ANDHRA JYOTHI Vijayawada Regd. No. H 543 ఉదయం 122164 ★★ Telephone: 4343

ఆంధ్రజ్యోతి

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

చందా రేట్లు

	పేపర్ బాయ్ ద్వారా రు. న.పై.	పోస్టుద్వారా రు. న.పై
ఒక మాసానికి	3.25	3.75
మూడు మాసాలకు	9.50	11.25
ఆరు మాసాలకు	19.00	22.50
సంవత్సరానికి	38.00	45.00

సర్క్యులేషన్ మేనేజర్
ఆంధ్రజ్యోతి, పో. బా. నెం. 334, విజయవాడ-2.

నంపుటి 7 :: సంచిక 104 | విజయవాడ, అక్టోబర్ 14, 1966 శుక్రవారం | 6 పేజీలు :: 10 పైసలు

రెండువేలయేళ్ళనాటి పాదరక్ష

లండన్, అక్టోబర్ 13— "కాగితం"తో చేసిన ఒక పాదరక్ష మొన్న ఈజిప్టు ప్రత్నకాలలో బయట పడింది. ఈ పాదరక్ష కాగితంతో చేసినదంటే నమ్మరాని కష్టమే. కాని, ఇదిఒక కాగితం విశేషంతో తయారు చేయబడిందని శాస్త్రవేత్తలు నిర్ధారణ చేశారు. మరొక విశేషమేమంటే, ఇది రెండువేల సంవత్సరాల నాటిదని వీరు చెబుతున్నారు.

సిబ్బంది అజాగ్రత్త కాజీపేట ఎక్స్‌ప్రెస్ ప్రమాదానికి కారణమట

మరణించిన ఇద్దరిలో ఒకరు సికింద్రాబాద్‌కు, మరొకరు విజయవాడకు చెందినవారని వార్త

విచారణకు బెంగుళూరునుంచి 15వ తేదీన అధికారి రాక

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, అక్టోబర్ 13—

ఇక్కడికి 20 కిలోమీటర్ల దూరంలోవున్న ఘట్కేసర్ వద్ద జరిగిన రైలు దుర్ఘటన వ్యక్తుల విధినిర్వహణ లోపంవల్ల జరిగిందని భావించబడుతున్నది. ఈ దుర్ఘటన ఫలితంగా ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే మరణించారు.

చనిపోయినవారిలో ఒకరు సికింద్రాబాదు చిలకలగూడాకు చెందిన సయ్యద్ అహమ్మద్ కాద్రి అనే ఒక సర్వేయర్ అని తెలుస్తున్నది. ఈయన కాజీపేట పేరుతున్నారు. ఈయన మృతదేహాన్ని బంధువులు గుర్తుపట్టారు.

రెండవ వ్యక్తి విజయవాడలో ఒక బట్టల దుకాణానికి చెందిన కోటేశ్వరరావు అనే పేరుగల వ్యక్తి అయి ఉండవచ్చునని అనుమానిస్తున్నారు. హైదరాబాద్‌లోని ఒక షాపు కోటేశ్వరరావు పేరుతో ఇచ్చిన ఒక బిల్లు ఇతని జేబులో కనబడడమే అందుకు ఆధారం అని తెలుస్తున్నది. రైల్వే అధికారులు విజయవాడకు నేటి ఉదయం ఒక సందేశం పంపించారు.

వీరి మృతదేహాలను శవపరీక్షకోసం నేడు హైదరాబాద్ తెచ్చారు. నేటి ఉదయం ఎనిమిది గంటలకు పంచనామా జరిపి ఈ దుర్ఘటన ప్రమాదవశాత్తు జరిగిందని తీర్మానించారు.

ఈదుర్ఘటన జరిగినప్పుడు మెయిన్ లైను మీద గూడ్సుబండి బోగీలు నిలిచి వుంటున్నది. అది సుమారు అరగంటమంచి మెయిన్ లైన్‌మీద ఉన్నప్పటికీ ఎక్స్‌ప్రెస్‌కు కూడా అక్కడ లైనుకు సిగ్నల్ ఎలా ఇవ్వబడిందో అర్థంకావడంలేదు.

అక్కడికి దగ్గరలోవున్న బ్రూక్‌బాండ్ ఫ్యాక్టరీ యాజమాన్యం గాయపడినవారిని బండపగలాలు అనుమతులకు చేర్చడంలో ప్రశంసనీయమైన కృషి చేసింది. ఆ కంపెనీ సిబ్బంది గాయపడినవారిని బయటికి తీయడంలో తోడ్పడ్డారు. ఆ కంపెనీ వాహనాల సమ్మెటిని రైల్వే అధికారులకు అప్పగించారు. గాయపడినవారిలో మొదటి బ్యాచ్ దుర్ఘటన అనంతరం ఒక గంట లోపల అనుమతులలో చేర్చబడిందంటే దానికి బట్టి ఈ కంపెనీ చేసిన సహాయాన్ని తెలుసుకోవచ్చు.

సెంట్రల్ రైల్వే అతికారులు, జనరల్ మేనేజర్ శ్రీ డి. ఎస్. జోషా సాయకార్యాలు పోలీసు అధికారులు, పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ ఎ. కె. కె. వలియార్ సహాయకార్యాలు ఘటనాస్థలికి హుటాహుటిని వెళ్ళారు.

15వ తేదీ ఉదయం పది గంటలకు ఘట్కేసర్ వద్ద బెంగుళూరు అదిషనల్ రైల్వే సేఫ్టీ కమిషనర్ శ్రీ వి. వెంకట్రామయ్య విచారణ జరుపుతారని ప్రకటించబడింది.

ఇంజన్‌కు అనుకొని ఉన్న మూడవ తరగతి రైలు పెట్టెలో ప్రయాణం చేస్తున్న లాన్స్ నాయక్ బాలకృష్ణన్ పత్రికల వారితో మాట్లాడుతూ పెద్దెక ప్రయాణం చేస్తున్న 40 మంది ప్రయాణీకులు వారి సీట్ల నుంచి క్రిందికి పడిపోయిన తరువాతనే ఏమి జరిగిందో తెలిసిందని అన్నారు.

తక్షణమే పిల్లలు, స్త్రీలు ఏడ్పు సాగించారు. అందరి కంటే ముందు పెట్టె తలుపు బలవంతాన తెరిచి బయటికి వచ్చింది తాను లాన్స్ నాయక్ అని తెలుస్తున్నది. వెంటనే బయట సహాయం కలిగిన వారు ప్రయాణీకులను బయటకు తీయడం జరిగింది.

ఇంజన్‌నుంచి వరుసగా మూడో పెట్టెలో ప్రయాణం చేస్తున్న రైల్వే ఎలక్ట్రీషియన్ మాట్లాడుతూ ఈ రెండు రైళ్ళు గ్రద్దుకున్నట్టు అతి భయంకరంగా వుండినవి. తాను, తోటి ప్రయాణీకులు వేటికో సిద్ధమవుతున్నారు. చాలామంది కొద్ది గాయాలతో తప్పించుకున్నారని ఆయన తెలియజేశాడు. దుర్ఘటనకు గురియైన రైలులో చెప్పుతినకుండావున్న పెట్టెలను నేటి తెల్లవారుజామున నాలుగుగంటలకు లోపే ఇంజనుకు తగిలించి కాజీపేట పంపారు.

రైల్వే డివిజనల్ మేనేజరింపెండెంటు శ్రీ ఎ. ఆర్. సుందరరాజన్ పత్రికలవారితో మాట్లాడుతూ దుర్ఘటన జరిగిన కొద్ని గంటలలోనే గాయపడిన వారిని ఇంత సమయాలోని వివిధ ఆసుపత్రులలో చేర్పించట్లు చెప్పారు.

చీఫ్ ఆపరేటింగ్ మేనేజరింపెండెంట్ శ్రీ పి. యస్. పరమేశ్వరన్ మాట్లాడుతూ దుర్ఘటన సమాచారం అందగానే స్థానిక ఆసుపత్రులన్నిటికి, ఏరియా కమాండర్ బ్రిగేడియర్ సయ్యద్‌కు సహాయానికి కబురు పంపబడిందని చెప్పారు.

అనేక మంది డాక్టర్లు ఈ వార్త వినగానే హుటాహుటిని ప్రతిమ చికిత్స కౌశల్యాలు కలుగజేశారని ఆయన అన్నారు.

బ్రిగేడియర్ సయ్యద్ స్వయంగా మిలిటరీ ప్రత్యేకులతోను, డాక్టర్లతోను అక్కడికి వచ్చారని, ఈ విధంగా గాయపడినవారిని సాధ్యమైనంత త్వరలో ఆసుపత్రులకు చేర్చడం జరిగిందని ఆయన అన్నారు.

దుర్ఘటన వివరాలు

దక్షిణ మధ్య రైల్వే అధికారి ఒకరు మాట్లాడుతూ ఈ దుర్ఘటనవల్ల సికింద్రాబాద్ కాజీపేట లైన్‌మధ్య వార్తా సౌకర్యాలకు అవరోధం ఎర్పడలేదని అన్నారు. అయితే రైళ్ళ రాకపోకలలో కొంచెం ఆలస్యం జరుగుతుందని ఆయన అన్నారు.

ఈ ఎక్స్‌ప్రెస్ నిన్న రాత్రి తొమ్మిది గంటలకు హైదరాబాద్ సెంట్రల్ నుంచి బయలుదేరింది. దీనిలో వస్తున్న రెండు బోగీలను మద్రాసు నుంచి గ్రాండ్ ట్రంక్ ఎక్స్‌ప్రెస్‌కు తలపవలసి ఉంది.

నేటి ఉదయం పి. టి. ఐ. విలేకరి దుర్ఘటన స్థలాన్ని సందర్శించినప్పుడు దీనికి బోయిన పెట్టెలు క్రింద ప్రయాణీకులు ఇంకా ఏమైనా చిక్కుకుని లోయారేమో నని అన్వేషణ జరుగుతున్నది.

గూడ్స్ ఇంజన్‌తో ఎక్స్‌ప్రెస్ డీకొన్న ఇంజన్ పూర్తిగా ఉక్కుబోత పోసినదైనప్పటికి తునాతునకలైపోయింది. ఇంజన్ ప్రక్కనేవున్న పెట్టె గార్డ్, పార్సెలు, మూడవ తరగతి ప్రయాణీకులది. ఈ పెట్టెకు అది ఎగిరి ప్రక్కన రైల్వేలైనుమీద పడింది.

ఈ పెట్టెలోవున్న 30, 40మంది ప్రయాణీకులకు గాయాలు తగిలాయి. కొంతమందికి తీవ్రంగా కూడా తగిలాయి.

చనిపోయిన ఇద్దరిలో ఒకరు పెట్టెలో నుంచి క్రిందికి పడ్డారని తెలుస్తున్నది.

(మిగతా 4 వ పేజీలో)



ఆంధ్రప్రదేశ్ చతుర్థ ప్రణాళిక పెట్టుబడి 775 కోట్ల నుంచి 630 కోట్ల రూపాయలకు తగ్గింది

ప్రణాళిక అమలులో పంచాయతీ సంస్థల పాత్ర

క్రియాశీలమైనదని కేంద్రమంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం వివరణ

రాష్ట్ర సమాజాభివృద్ధిశాఖ మంత్రుల సమావేశానికి ప్రారంభోత్సవం

న్యూఢిల్లీ, అక్టోబర్ 13—

జాతీయ ప్రణాళికను అమలు జరపడంలో పంచాయతీ రాజ్య సంస్థలు కూడా కీలక పాత్రను స్వీకరించవలసి వుంటుందని కేంద్ర ఆహార, సమాజాభివృద్ధి శాఖ మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం నేడిక్కడ పేర్కొన్నారు.

"ప్రణాళికలో భాగస్వాములుగా కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలకు తోడుగానుంచాయతీరాజ్య సంస్థలు కూడా తమ వంతు పాత్రను నిర్వహించాలి" అని ఆయన అన్నారు.

రాష్ట్రాల పంచాయతీ రాజ్య మంత్రులు వార్షిక సమావేశానికి శ్రీ సి. సుబ్రహ్మణ్యం నేడిక్కడ ప్రారంభోత్సవంచేస్తూ ప్రణాళికలో క్రియాశీల పాత్రను పంచాయతీ రాజ్య సంస్థలు నిర్వహించాలని అన్నారు.

ప్రణాళికా రచన, వనరుల సమీకరణ పథకాల అమలులో అధికంగా పంచాయతీ సంస్థలు పాల్గొనడాన్ని ప్రోత్సహించాలని ఆయన సూచించారు.

గ్రామీణ ప్రాంతంలో సాంఘిక ఆర్థిక పరివర్తనను విజయవంతంగా తీసుకురావడానికి ఈ సర్వ అవసరమనే ఆయన అన్నారు.

పంచాయతీ రాజ్యసంస్థల నిర్వహణలో అనేక అవరోధాలు కల్పిస్తున్నారని, వాటిని తొలగించబోయిన పక్షంలో సమర్థంగా ఆ సంస్థలు పుంజుకోగలవని ఆయన హెచ్చరించారు. ఈ అవరోధాలను తొలగించాలని ఆయన సూచించారు.

ఆర్థిక ఆటంకాలు పుండకపోవు నని, అయితే సమర్థంగా విధి నిర్వహణకు అవి అంతరాయంగా వుండరాదని ఆయన అన్నారు.

సమాజాభివృద్ధి కార్యక్రమాల విషయంలో నిర్దిష్టమైన పథకాన్ని రూపొందించాలని ఆయన సూచించారు. అభిప్రాయాలను తొలగించాలని ఆయన అన్నారు. వ్యవసాయ రంగంలో అధికోత్పత్తి సాధన దృష్ట్యా ఈ పరిస్థితి పరిశీలించాలని ఆయన కోరారు.

సమాజాభివృద్ధి కృషిని ఆయన వివరిస్తూ, వచ్చే పది సంవత్సరాలలో వ్యవసాయ రంగంలో ఉత్పత్తిని రెండింతలు చేయాలని అన్నారు.

జోర్డాన్-ఇజ్రాయెల్ సరిహద్దులో పోరాటం

బుధవారం రెండు పక్షాలమధ్య జరిగిన సంఘర్షణలో నలుగురి మృతి

జెరూసలెమ్, అక్టోబర్ 13—

జోర్డాన్, ఇజ్రాయెల్ సరిహద్దు గస్తీదళాలమధ్య నిన్న రెండు గంటలపాటు భీషణ పోరాటం జరిగింది.

జోర్డాన్ భూభాగంలో జరిగిన ఈ పోరాటంలో ఇజ్రాయెల్ సైనికులు ముగ్గురు మరణించారని, తమ సైనికుడు ఒకడుమాత్రం తప్పిపోయాడని జోర్డాన్ సైనికాధికారులు ప్రకటించారు.

ఇజ్రాయెల్ గస్తీ పోలీసులు నిన్న ఉదయం పొగమంచుతో పొరపాటున సరిహద్దు దాటిన పర్యటకులను ఈ ఘర్షణ జరిగినదని, ఒక ఇజ్రాయెల్ సైనికుడు మరణించాడని ఇజ్రాయెల్ సైనిక ప్రతినిధి చెప్పారు.

సమితి శాంతిపరిరక్షణ సంఘంతోకూడ సమన్వయంతో ఈ పోరాటాన్ని నిలిపివేయడం జరిగిందని జోర్డాన్‌నుంచి వార్త అందినవి.

భద్రతాసంఘం సమావేశానికి ఇజ్రాయెల్ అభ్యర్థన

న్యూయార్క్, అక్టోబర్ 13 — సిరియన్ తమ భూభాగంలోకి అక్రమంగా దొచ్చుకొస్తున్నారని ఆరోపిస్తూ ఈ విషయాన్ని చర్చించడానికి భద్రతాసంఘం సత్వరమే సమావేశం కావాలని ఇజ్రాయెల్ విన్నవించింది.

భద్రతా సంఘానికి ఈ నెల అధ్యక్షత్వం వహిస్తున్న బ్రిటన్ ప్రతినిధి లార్డ్ కారాడన్‌కు ఇజ్రాయెల్ ప్రతినిధివర్గం ఈ మేరకు విజ్ఞప్తి చేసింది.

ఇజ్రాయెల్ విదేశాంగమంత్రి అబ్బా ఎబెన్ దీర్ఘమైన చర్చలు జరిపిన తర్వాత ఈ అభ్యర్థన చేశారు.

సాధ్యమైనంత త్వరలో భద్రతాసంఘం సమావేశాన్ని ఏర్పాటుచేసే నిమిత్తం భద్రతా సంఘం సభ్యులతో లార్డ్‌కారాడన్ సంప్రదింపులు జరుపుతున్నారు.

అణ్వస్త్రాలు లేని రాజ్యాల మహాసభ

ఏర్పాటుకు పాక్ సన్నాహాలు

కరాచీ, అక్టోబర్ 13 — అణ్వస్త్రాలు వ్యాప్తిని నిరోధించాలన్న లక్ష్యంతో అణ్వస్త్ర రహిత రాజ్యాల సమావేశాన్ని ఏర్పాటు చేయడానికి పాకిస్తాన్ ప్రభుత్వం చర్యలు చేపట్టుతున్నది.

తదనంతర మహాసభలో తమ విదేశాంగ మంత్రి సిద్ధాంత చేసిన ప్రతిపాదనను వివిధ దేశాల మద్దతును సంపాదించడానికి కృషి చేయవలసిందిగా పాకిస్తాన్ ప్రభుత్వం విదేశాలలోని తమ ప్రతినిధులను కోరింది.

యాంటిబాలిస్టిక్ తయారుచేయడానికి ఇండియా యత్నిస్తున్నదని ఆరోపిస్తూ సమితి, జనీవా నిరాయుధీకరణ సత్యరాజ్యాలకు పాకిస్తాన్ ఒకలేఖ అందచేసింది.

అసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికా, యూరప్‌లలోని అణ్వస్త్రాలు లేని రాజ్యాల సమావేశం ఏర్పాటు చేయడమే పాకిస్తాన్ ఉద్దేశ్యమట.

వెస్టిన్, అక్టోబర్ 13— భారత ఉపరాష్ట్రపతి డాక్టర్ జాకీర్ హుసేన్ నేడిక్కడ నుంచి విమానంలో అంకారా బయలు వెళ్ళారు.

గ్రామీణ ప్రాంతాలలో 70, 80 లక్షల మంది నిరుద్యోగులున్నారని ఆయన అన్నారు.

ప్రాథమిక అవసరాల విషయంలో ఇంకా చేయవలసినది ఎంతో వున్నదని ఆయన అన్నారు.

గ్రామీణ ప్రాంతంలో సుమారు 80 గ్రామాలు పెద్ద రోడ్డుకు అయిదు మైళ్ళ దూరంలో వున్నాయని, మరికి 65 వంతుల గ్రామాలు మార్కెట్టు సెంటర్స్‌కు అయిదుమైళ్ళ కంటె హెచ్చుదూరంలో వున్నాయని ఆయన అన్నారు.

పది వంతుల గ్రామాలకు వైద్య సదుపాయం 20 మైళ్ళ దూరంలో లభిస్తున్నదని ఆయన అన్నారు.

సుందరీకరణ పథకాలను గురించి శ్రీ సుబ్రహ్మణ్యం ప్రస్తావించి, అందులో కేవలం గ్రామాలలో మంచినీటి పథకాలను గురించి సర్వే జరుగగా లక్షకు పైగా గ్రామాలలో మంచినీటి పథకాలు లేవని, మరి కొన్నింటికి దాటిదాలని ఏర్పాట్లు వున్నాయని అన్నారు.

500 కోట్ల వ్యయం

మూడు ప్రణాళికలలోను సమాజాభివృద్ధి కార్యక్రమంపై 500 కోట్లకు పైగా వ్యయం చేయడం జరిగినదని, 70 వేల జనాభాగల బ్లాకుకు 15 సంవత్సరాలలో 17 లక్షల రూపాయల వ్యయమవుతుందని సాధించవలిగిన దేమిటి అని ప్రశ్నించవచ్చునని ఆయన అన్నారు.

గ్రామీణ ప్రాంతాల అభివృద్ధివల్ల మెరుగైన శ్రద్ధాసక్తులను ప్రదర్శించ లేని వుంటుందని ఆయన అన్నారు.

ఈ సంస్కరణలు అమలుకు ఒక సంస్థను నియమించాలని ఆయన సూచించారు.

గుంటూరులో విద్యార్థుల నిరాహార దీక్ష

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

గుంటూరు, అక్టోబరు 13—తమపై పోలీసులు పెట్టిన కేసులను ఉపసంహరించుకోవలెనని ఇరువురు విద్యార్థినులతో సహా మొత్తం ఎనిమిదిమంది విద్యార్థులు ఇక్కడ చేస్తున్న నిరాహార దీక్షను బలపరచవలసినదిగా విద్యార్థి కార్యావరణ సమితివారు నేరు పెరిగ్రాముల ద్వారా ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని కాలేజీ విద్యార్థుల యూనియన్‌లకు విజ్ఞప్తి చేశారు.

పట్టణ కాంగ్రెసు ప్రెసిడెంటు శ్రీ జి. వి. పున్నయ్య కాత్రి అధ్యక్షతన జరిగిన అఖిలపక్ష రాజకీయ సమావేశంలో కేసులను ఉపసంహరించుకోవలసినదిగా విజ్ఞప్తి చేశారు. ఇలా ఉపసంహరించుకోనివి పక్షంలో తాము కూడా నిరాహార దీక్షను ప్రారంభించగలమని వివిధ రాజకీయ పార్టీలవారు తెలియచేశారు. అదే సమయంలో రాజీ సంప్రదింపులు జరుగుతున్నాయి గనుక, తమ దీక్షను విరమించుకోనవలసినదిగా వారు విద్యార్థులకు విజ్ఞప్తిచేశారు.

కాపవరపట్టణ శ్రీ జి. రామస్వామిరెడ్డి, కాపవమండలి సభ్యులు శ్రీ వై.సి రంగారెడ్డి ప్రభృతులు, అన్ని రాజకీయపార్టీలనాయకులు నిరాహారదీక్ష చేస్తున్నవారిని పరామర్శించారు. జిల్లా పరిషత్తు చెయిర్మన్ శ్రీ పేడూరి నాగేశ్వరరావు, శ్రీ చేబ్రోలు హనుమయ్య ఫోన్‌ద్వారా ముఖ్యమంత్రితో రాజీసంప్రదింపులు జరుపుతున్నారు.

డాక్టరు చిగురుకోట నాగేశ్వరరావు నిరాహారదీక్ష చేస్తున్నవారి ఆరోగ్యాన్ని పరీక్ష చేశారు.

నైఋతి ఆఫ్రికా సమస్య; జనరల్ అసెంబ్లీలో తీవ్రగందరగోళం

దక్షిణాఫ్రికా పాలనకు స్వస్తిచెప్పాలని అమెరికా ప్రతినిధి గోల్డుబర్గ్ ఉద్ఘాటన

జోహన్స్‌బర్గ్ ప్రతినిధి ప్రసంగానికి నిరసనగా ఆఫ్రికన్ దేశాల సభ్యుల వాకౌట్

న్యూయార్క్, అక్టోబరు 13—

నైఋతి ఆఫ్రికా భవిష్యత్తుపై చర్చ సందర్భంలో నిన్న సమితి జనరల్ అసెంబ్లీలో తీవ్ర గందరగోళం చెలరేగింది.

నైఋతి ఆఫ్రికాను పరిపాలించే హక్కును దక్షిణాఫ్రికా కోల్పోయినదని, దాని ఆక్యాయిపీకి సమితి ఒక కమిషన్‌ను ఏర్పాటు చేయాలని జనరల్ అసెంబ్లీలో అమెరికా సూచించింది.

దానిపై దక్షిణాఫ్రికా ప్రతినిధి మాట్లాడుతూ ఆ ప్రాంతంపై తన పరిపాలనను రద్దుచేయడానికి సమితి ఎట్టి ప్రయత్నం చేసినా దాన్ని తాము ప్రతిఘటించగలమని ప్రకటించారు.

దక్షిణాఫ్రికా పరిపాలనను తొలగించి, దాని పరిపాలనకు సమితి ఒక వ్యవస్థను ఏర్పాటుచేయాలని, ఆ ప్రాంతం స్వాతంత్ర్యానికి తోడేవి నిర్ణయించాలని ఆఫ్రో-ఆసియన్ రాజ్యాలుచేసిన ప్రతిపాదనలపై చర్చ జరుగుతున్న సందర్భంలో వాగ్వివాదం జరిగింది.

నానాజాతిసమితి అప్పగించిన బాధ్యతలను నిర్వహించడంలో దక్షిణాఫ్రికా విఫలమైనదని అమెరికా ప్రతినిధి ఆర్థర్ గోల్డుబర్గ్ విమర్శించాడు.

ఆ ప్రాంతంలో దక్షిణాఫ్రికా జాతి వివక్షను ప్రవేశపెట్టలేదని కూడా ఆయన అన్నారు.

నైఋతి ఆఫ్రికాకు అంతర్జాతీయ ప్రతిపత్తి కలదని వ్యవయం నిర్ణయించారం హక్కుపొందే వరకు ఆ ప్రాంతానికి అప్రతిపత్తివుండాలని గోల్డుబర్గ్ అన్నారు.

నైఋతి ఆఫ్రికాపై ఏకరాజ్యసమితి కమిషన్‌లో పనిచేయడానికి అమెరికా సంతోషంతో అంగీకరించగలదని ఆయన అన్నారు.

ఆఫ్రికన్ దేశాల ప్రతినిధుల వాకౌట్

దక్షిణాఫ్రికా విదేశాంగ మంత్రి తన వాదనను వైపై ప్రసంగించడానికి దక్షిణాఫ్రికా, ప్రతినిధి డాక్టర్ హెల్గార్ ముల్లర్ వేదికపైకి వెళ్ళినప్పుడు ఆఫ్రికన్ దేశాల ప్రతినిధులు సమావేశంనుంచి వాకౌట్ చేశారు.

డాక్టర్ ముల్లర్ తన ప్రసంగంలో ఇలా అన్నారు :

"మా దేశం భద్రతకు గాని, మాకు అప్పగించబడిన ప్రాంతపు అభద్రతకు గాని ఎట్టి ప్రమాదం సంభవించినా మా పూర్తి శక్తితో దాన్ని ప్రతిఘటించగలం."

డాక్టర్ డి.ఎస్. రెడ్డి రిట్ పిటిషన్ కొట్టివేత

హైదరాబాద్, అక్టోబరు 13— ఉస్మానియా యూనివర్సిటీ చట్టంలోని కొన్ని నిబంధనలను సవాలుచేస్తూ ఉస్మానియా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ డి.ఎస్ రెడ్డి దాఖలుచేసుకున్న రిట్ పిటిషన్‌ను ఆంధ్రప్రదేశ్ హైకోర్టు నేడు కొట్టివేసింది.

ఈ సంవత్సరం ఆరంభంలో రాష్ట్ర అసెంబ్లీచే ఆమోదించబడిన ఒక సవరణ బిల్లు ద్వారా ఉస్మానియా యూనివర్సిటీ చట్టంలోకి కొత్తగా చేర్చిన నిబంధన ప్రకారం సవరణ బిల్లు అమలులోకి వచ్చిన 90 రోజులలోగా కొత్త వైస్ ఛాన్సలర్‌ను ఛాన్సలర్ నియమించవలసి వున్నది.

వైస్ ఛాన్సలర్ పదవినుంచి ఎట్టి కారణం లేకుండానే తనను తొలగించడానికి అని బంధనను చేర్చడం జరిగినట్టు శ్రీ డి. ఎస్ రెడ్డి తమ రిట్ పిటిషన్‌లో ఆరోపించారు. "ముఖ్యమంత్రికి నాకు మధ్య వచ్చిన వ్యక్తిగత విభేదాలే ఇందుకు ముఖ్యకారణం" అని శ్రీ డి.ఎస్. రెడ్డి తమ రిట్‌లో ఉదహరించారు.

అందువల్ల సెక్షన్ 13 (ఎ) తో కూడుకున్న 1966 సంవత్సరపు ఉస్మానియా యూనివర్సిటీ రెండవ సవరణ చట్టంలోని రెండవ సెక్షన్ చెల్లనేరదని శ్రీ డి. ఎస్. రెడ్డి తమ రిట్ పిటిషన్‌లో పేర్కొన్నారు.

డాక్టర్ డి. ఎస్. రెడ్డి దాఖలు చేసుకున్న రిట్ పిటిషన్‌ను హైకోర్టు న్యాయమూర్తులు శ్రీ అనంత నారాయణ అయ్యర్, శ్రీ నరసింహగార్లు నేడు త్రోసివేస్తూ,

"న్యాయమూర్తులు తమ తీర్పులో ఈ విధంగా పేర్కొన్నారు.

"అక్షేపించబడిన నిబంధన రాజ్యాంగబద్ధమైనదే. ఆ నిబంధన నిబంధనను చేర్చే అధికారం రాష్ట్రశాసనసభకు వున్నది. అది రాజ్యాంగ విరుద్ధమైనదేమీ కాదు.

రెండవ సవరణలో సెక్షన్ 13 (ఎ) ను చేర్చడంలో ముఖ్యమంత్రికి వ్యక్తిగత ప్రయోజనం వున్నదనడానికి వీలులేదు."

"దౌర్జన్య చర్యలు విరమించండి"

విద్యార్థులకు ఆచార్య కృపలానీ హితవు

న్యూఢిల్లీ అక్టోబర్ 13 — హింసాయుత చర్యలవల్ల విద్యార్థులకోసం వారి తల్లిదండ్రులకు, దేశానికికూడా తీరనిష్టం సంభవించగలదని, అందువల్ల వారు ఈ పద్ధతులను విరమించాలని ఆచార్యకృపలానీ నేడు కోరారు.

అహింసాయుతమైన సత్యాగ్రహం ద్వారా స్వాతంత్ర్యాన్ని సంపాదించిన మనం మన కోరికలు అందరకు ఆమోదయోగ్యమైనవైతే ఇప్పటి ప్రజాస్వామ్య వ్యవస్థలో అహింసాయుతంగానే సాధించగలమని తాను విశ్వసిస్తున్నానని ఆయన అన్నారు.

విశేషచర్యలకు నుంచి తిరిగిరాగానే కృపలానీ ఒక ప్రకటన చేస్తూ విద్యార్థులు తమ సమస్యలను ఒక జాతిగా రూపొందించి ప్రభుత్వం ముందుంచాలన్నారు.

వాటిని ప్రభుత్వం ఆమోదించక పోతే అప్పుడు ఆ సమస్యలను వారు దేశం ముందుంచ వచ్చునన్నారు.

ఆందోళన జరిపేవారెవరైనా తాము కోరేది ప్రజాశ్రేయస్సుకోసమేనని ప్రజలకు తెలుపుచెప్పగలగాలని లేకపోతే అంతకు మించిన సంఘ వ్యతిరేకచర్య వుండబోదని అన్నారు.

శ్రీ సంజీవరెడ్డి భువనేశ్వర్ రాక

భువనేశ్వర్, అక్టోబర్ 13 — ఒరిస్సా మంత్రివర్గ సంక్షోభ పరిష్కారానికి కాంగ్రెసు అధ్యక్షుని పనుపున కేంద్ర ప్రభుత్వం రవాణా, పౌర విమానయాన శాఖ మంత్రి శ్రీ ఎస్. సంజీవరెడ్డి కలకత్తా నుంచి విమానంలో నేటి ఉదయం ఇక్కడికి వచ్చారు. ఆయన భువనేశ్వర్‌లో మూడు రోజులు వుంటారు.

మంత్రివర్గ సంక్షోభ పరిష్కారానికి ఏదైనా పథకాన్ని సూచించనున్నారా అని తనను విమానాశ్రయంలో విలేకరులు ప్రశ్నించగా శ్రీ రెడ్డి సమాధానమివ్వడానికి నిరాకరించారు.

ఆయన వెంట కేంద్ర పరిశ్రమల సహాయ మంత్రి శ్రీ నిరుపేంద్ర మిశ్రా కూడా వున్నారు.

1966 అక్టోబర్ 14 శుక్రవారం
శ్రీ పరాభవనామ సంవత్సరం
భాద్రపద అమావాస్య
అమావాస్య: ఉ॥ 9.21 చిత్త: రా॥ 12.56
వర్జ్యం: సా॥ 10.41 నుంచి 12.07 వరకు
" తె॥ 8.00 " —

1966 అక్టోబర్ 15 శనివారం
శ్రీ పరాభవనామ సంవత్సర
ఆశ్వయుజ శుద్ధ పాడ్యమి
పాడ్యమి: ఉ॥ 8.04 స్వాతి: రా॥ 10.41
శేష వర్జ్యం: ఉ॥ 7.31 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసోమా జ్యోతిర్గమయ"

ఇంతలో మరొక ప్రమాదమా?

నాలుగురోజులైనా కాకుండా, దక్షిణ మధ్య రైల్వేలో మరొక ప్రమాదమా? సోమవారంనాడు హుబ్లీ డివిజన్‌లో మిరాజ్‌వద్ద జరిగిన ప్రమాదపు విభ్రాంతినుంచి దేశం ఇంకా తేరుకోనైనాలేదు. ఇంతలోనే నిజిందరాబాదు, కాజీపేటలమధ్య ఘట్కేసర్‌లో మరొక ఘోర ప్రమాదం జరిగిపోయింది.

అదృష్టవశాత్తు ఈసారి మృతుల సంఖ్య మొదటి ప్రమాదంలో వున్నంతగా లేదు. తొలివార్తల ప్రకారం ఏ నూరుమందో చనిపోయి వుంటారని భయపడడం జరిగింది. ప్రమాదపు ఉధృతాన్నిబట్టి మృతుల సంఖ్యను ఎక్కువగా అంచనా వేసినట్టున్నారు. ఆ తర్వాతకూడా పదిమంది మృతులైనట్టు దాదాపు ధ్రువపడిన వార్తలే వచ్చాయి. కాని, చివరకు ఇద్దరే పోయినట్టుగా గురువారం మధ్యాహ్నంవరకు అందిన వార్తలు తెలుపుతున్నాయి. మరి పెక్కుమంది తీవ్రంగా క్షతగాత్రులైనట్టు, వారికి అధికారులు సకలవిధమైన వైద్యోపచారాలు చేస్తున్నట్టు తెలుస్తున్నది. వారంతా సురక్షితంగా త్వరలో కోలుకోవాలని కోరుకుంటున్నాము. మృతుల కుటుంబాలకు సానుభూతి తెలుపుతున్నాము.

నిజిందరాబాదునుంచి రాత్రి తొమ్మిది గంటలకు బయలుదేరిన ఎక్స్‌ప్రెస్ బండి పదునాల్గు మైళ్ళ దూరంలోగల ఘట్కేసర్ వద్ద నిలిచివున్న గుడ్స్ బండి ఇంజన్‌ను ఢీకొన్నది. దీనితో ఎక్స్‌ప్రెస్ ఇంజన్ పూర్తిగా ధ్వంసం కావడమే కాక, దాని వెనుకనున్న రెండు పెట్టెలుకూడా తుత్తునియలైనాయి. వాటిలో ఒకటి మొదటి తరగతికి, రెండవది మూడవ తరగతికి చెందినవి. నిండా ప్రయాణీకులున్నారు. అయినా, పెక్కుమంది మృత్యుముఖంనుంచి తప్పించుకొని బయటపడడం అదృష్ట విశేషమే.

నిలిచివున్న గుడ్సును ఎక్స్‌ప్రెస్ ఢీకొనడం ఏ విధంగా జరిగిందో, దీనికిబాధ్యులెవరో తెలియడంలేదు. సోమవారంనాటి దుర్ఘటన నిద్రోహచర్య ఫలితంగానే జరిగివుండవచ్చు. ఇక్కడకూడా ఇట్టిదేదైనా జరిగివుంటుందా? కాకపోవచ్చు. పొరపాటువల్లనో, అజాగ్రత్తవల్లనో జరిగివుండవచ్చు. సిగ్నలింగ్ లోపమో, పట్టాలు మారడంలో లోపమో, మరేదో కారణం కావచ్చు. ఏదైనా, శ్రద్ధాలోపంవల్ల జరిగినట్టే కదా! అది ఎందువల్ల సంభవించిందో, ఎవరి అజాగ్రత్త కారణమో దర్యాప్తులోగాని తేలదు.

దక్షిణ మధ్య రైల్వే ప్రారంభమైన పదిరోజుల వ్యవధిలో ఇది రెండవ ప్రమాదం కావడమే మరింత విచారకరంగా వున్నది. విశాలమైన రైల్వే మండలాలను తగ్గించి, తదిమట్టపు కొత్త మండలాన్ని నిర్మించడంలో ఒక ఉద్దేశం ఇటువంటి ప్రమాదాలకు అవకాశాలను తొలగింది, రైళ్ళ రాకపోకల నిర్వహణను సుకరం, సులభం చేయడంకూడా. అయినప్పుడు ఆ కొత్త రైల్వే మండలంలోనే, ప్రారంభమైన పదిరోజులలోనే ఇట్టి ప్రమాదాలు జరగడం రైల్వే మంత్రిత్వ శాఖకుగాని, మండలం అధికారులకుగాని, సిబ్బందికిగాని ఏమంత ప్రతిష్ఠాకరం? ప్రాణాలరచేతపట్టుకుని ప్రయాణాలు చేయవలసిన దుర్గతికి కలుగుతుండగా మన రైల్వేలపై ప్రజలకు ఏపాటి విశ్వాసం మిగులుతుంది? ఇది మన రైల్వేశాఖ తీవ్రంగా ఆలోచించాలి.

ఈ రెండు ప్రమాదాలను క్షుణ్ణంగా దర్యాప్తుచేసి, కారణాలను, కారకులను కనుగొని కఠిన చర్యలు గైకొనడం అధికారుల [illegible] విధి. ఇకముందు ఇటువంటి ప్రమాదాలు జరగబోవనే హామీలేదు. అందుచేత ఎక్కడా ఏ లోపం జరగకుండా వెయ్యి కళ్ళతో కనిపెట్టి వుండడం, కనిపెట్టి వున్నట్టు ప్రజలకు నమ్మకం కలిగించడం రెండవ విధి. రైల్వే అధికారులు ఈ విధులను సక్రమంగా నెరవేర్చగలరని ఆశిస్తున్నాము.

ఆహారమంత్రి హెచ్చరిక

ఎవరి కాళ్ళపై వారు ఆధారపడాలేగాని, ఇతరుల నెత్తిపై కూర్చుంటే, వారైనా ఎంతకాలమని పోషిస్తారు? ఇది ఒక వ్యక్తి విషయంలో ఎంత వాస్తవమో ఒక జాతి విషయంలోకూడా అంతే.

అందువల్లనే, కేంద్ర ఆహారమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం మొన్న ఒక ప్రకటన చేస్తూ, వచ్చే ఏడాది ఆహార ధాన్యాల దిగుమతి ఇప్పటికంటె చాలా తక్కువగా వుంటుందని, మన కాళ్ళపై మనం నిలబడక తప్పదని హెచ్చరించారు.

ఇప్పటివరకు విదేశాలనుంచి ఆహార ధాన్యాలను దిగుమతి చేసుకుని మనం కాలం గడుపుతున్నాము. ఆహార రంగంలో మన ఈ పరాధీనత ప్రభావం రాజకీయరంగంపైకూడా అప్పుడప్పుడు ప్రసరిస్తున్నది. సహాయం చేసే దేశం ఒక్కొక్కప్పుడు బెదరిస్తుంది; మరొకప్పుడు అదలిస్తుంది. మరి, ఇతరుల దయా ధర్మాలపై ఆధారపడితే అంతేకాదా? అందువల్ల, ఈ పరాధీనత ఎంత త్వరగా తొలగితే అంత మంచిది.

ఈ ఏడాది కోటి 20 లక్షల టన్నుల ఆహార ధాన్యాలను దిగుమతి చేసుకొనగా, వచ్చే సంవత్సరం 50 లక్షల టన్నులు మాత్రమే దిగుమతి చేసుకొనవున్నట్టు ఆహార మంత్రి వెల్లడించారు. అంటే ఈ యేడాది దిగుమతి చేసుకున్న వాటిలో సగానికంటె తక్కువేనన్నమాట. కాగా, కనీసం ఈమేరకు ఆహారరంగంలో మనం వచ్చే ఏడాదికి అధికోత్పత్తిని సాధించాలి. ఇందుకు మేలిరకం వ్యవసాయ పరికరాలు, ఇతోధికంగా ఎరువులు, ఆధునికమైన సాగు పద్ధతులను అవలంబించడమేగాక ఉత్తమైన వరి వంగడాలను మనం ఎన్నుకోవాలి. ఈ సందర్భంలో ఏ వరి వంగడం హెచ్చు దిగుబడి నిస్తుందన్న వాదోపవాదాలతో ప్రొద్దుపుచ్చడం అనవసరం. అత్యధికమైన దిగుబడినిచ్చే వంగడాలనే వాడాలి. కొత్త వంగడాలను కనిపెట్టడానికి కృషి జరగాలి.

ద్విగుణీకృత దీక్షతో ప్రభుత్వం, ప్రజలు కృషిచేసినప్పుడే ఆహారరంగంలో పరాధీనతను పారద్రోలి, స్వయంపోషకత్వాన్ని సాధించగలుగుతాము.

నిజమైన మైత్రి

అరుదుగా తప్ప లభించని వాటికే ప్రపంచంలో విలువ. బంగారం అరుదైనదే. ప్లాటినమ్ మరింత అరుదైనది. యురేనియం ఇంకా అరుదు. అందుకే వాటి కంత విలువ.

కాని, జీవితంలో అన్నిటికంటే అరుదైనవి కర్తృత్వేని చిరునవ్వు, కల్మషంలేని మాట, కష్టకాలంలో చేయూత, కలకాలం నిలిచేమైత్రి! అవి ఎదురైనప్పుడు కలిగే సంతోషానికి అరీదు కట్టడం ఏ పరాబు తరం?

జీవితం గడుస్తున్నకొద్దీ, పాత మిత్రులు పోతూ వుంటారు; కొత్త మిత్రులు వస్తూ వుంటారు. కాని, పాత మిత్రులను మరచిపోకుండా, తమ అంతస్తు పెరిగినా అప్యాయత మాత్రం తరగకుండా నిలుపుకోగలిగినవారెందరుంటారు?

మొన్న శ్రీమతి ఇందిరా గాంధి డార్జిలింగ్ వెళ్ళినప్పుడు తాను చిన్నతనాన శాంతినికేతన్‌లో విద్యాభ్యాసం చేస్తున్న కాలంలో తనకు తోడుగా వుండే ఒక మిత్రుని కలుసుకుని కుశల ప్రశ్నలు వేశారట. ఆ మిత్రుడిప్పుడు ఎక్కడో నౌకరుగా పనిచేస్తున్నాడట. ఆమె ఇప్పుడు ఒక పెద్ద దేశానికి ప్రధాని. ఆమె ఆతనికేమీ సహాయం చేయకపోవచ్చు; చేసినా అతడు స్వీకరించకపోవచ్చు. కాని, తనను చూసి, చిన్నతనాటి ముచ్చట్లు జ్ఞప్తికి తెచ్చుకొనడానికి అంగీకరించడమే అతనికి మహదానందం కలిగించిందట!

కుచేలుడు, శ్రీకృష్ణుడువలె ద్రోణుడు, ద్రుపదుడు చిన్ననాటి సహాధ్యాయులే. అయినా తనవద్దకు భిక్షార్థియై వచ్చిన కుచేలుడిని కృష్ణుడు ఆదరిస్తాడు; ద్రోణుడిని ద్రుపదుడు నిరాదరిస్తాడు. జీవితంలో వారూ వుంటారు, వీరూ వుంటారు. ఎటొచ్చీ మొదటివారు అరుదుగా కనిపిస్తారు. అందుకే వారింత విలువ.

ప్రపంచ రాజకీయాలు

ప్రధాని విల్సన్‌పై లేబర్ పార్టీ తిరుగుబాటు

బ్రైటన్‌లో జరిగిన లేబర్ పార్టీ మహాసభ ఈ వారం వార్తలన్నింటికంటె ప్రాధాన్యం వహించింది. ఒకప్పుడు "ప్రిన్సిపుల్ జెంట్" విహార కేంద్రమైన ఈ నగరం మొన్న బ్రిటిష్ ప్రధానికి, అధికారపక్షమైన లేబర్‌పార్టీకి మధ్య యుద్ధరంగంగా మారింది.

కొద్దివారాల కిందట ఇక్కడ కామన్వెల్త్ ప్రధానుల సభ జరిగినప్పుడు, ప్రధాని విల్సన్‌కు, మిగిలిన ప్రధానులకు జరిగినట్టే బ్రైటన్‌లోకూడా రెండు పక్షాలకుమధ్య "టగ్ ఆఫ్ వార్" జరిగింది.

వేతనాల స్తంభనకు విల్సన్ తీసుకున్న చర్యను ఆమోదించడానికి ఈ మహాసభ నిరాకరించింది. విల్సన్ తీసుకున్న చర్య ప్రకారం వేతనాల విషయమై ఏ ట్రేడ్ యూనియనిస్టు ఇక యజమానులతో చర్చ జరపకూడదు. అంతేకాదు. వేతనాలకు సంబంధించిన వివాదంలో పక్షాలకు ఇక తావులేదు.

ఈ చర్య బ్రిటన్ ఆర్థిక సమస్యలను పరిష్కరిస్తుందని విల్సన్ వాదం. బ్రిటన్‌లోని ప్రతి కుటుంబానికి సగటున సాలీనా 150 పౌండ్లు కర్చు అవుతున్న ఆయుధ వ్యయాన్ని తగ్గించడంద్వారా ఈ సమస్యను ఎదుర్కోవాలని వాదించి, విల్సన్ ప్రతిపాదిత అయిదవపై ఎదురుదెబ్బ తీశారు.

లేబర్‌పార్టీ సోషలిస్టు సూత్రాలు ఏమైపోయినవని మహాసభలో విల్సన్‌ను నిలదీసి అడిగారు. కేవలం జీతాలపై ప్రతికేటాయింపులే ఎందుకు తీసుకోవాలని, లాభాలు, ధరలను ప్రభుత్వం ఎందుకు కంట్రోలు చేయలేకపోయిందని, నామమాత్రంగా జాతీయం చేయబడిన పరిశ్రమల నిర్వహణను దోపిడీ బ్యాంకర్లకు, పెద్ద పారిశ్రామికవేత్తలకు ఎందుకు అప్పగించవని సభ్యులు సభలో అడిగారు.

వీటిలో ఏ ప్రశ్నకు విల్సన్‌గాని, ఆయన మంత్రివర్గ సభ్యులుగాని సమాధానం మివ్వలేకపోయారు. వీరుచెప్పిన సమాధానమల్లా కనిష్టత్తును గురించి వెలిరింపులు! పార్టీకి విధేయులుగా వుండవలసిందిగా విజ్ఞప్తులు!

ఈ సమాధానాలకు పార్టీలోని మితవాదులు కొంతలో కొంత సంతృప్తిపడినా, అతివాదులు మాత్రం ఇది పార్టీ నాయకత్వంతో పోరాటానికి నాంది అని చెప్పారు.

విల్సన్ తీసుకుంటున్న చర్యలు బాలాయించడానికి అశ్చర్యం కలిగిస్తున్నాయి. దరణ, ఆదాయాల బోర్డు అధ్యక్షునిగా అబ్రేహామ్స్ నియమించబడ్డారు. ఈయన మాజీ లేబర్ మంత్రి.

ఒక ప్రక్క వేతనాలను స్తంభింపజేయగా, మరొకప్రక్క దరణ పెరిగిపోతున్నవని ఈచర్య ఒకరు శ్రీ జోన్స్‌ను అడుగగా, ఆయన చాలా విచిత్రమైన సమాధానమిచ్చాడు:

"దరణ పెరగడమే ఇప్పుడు ప్రభుత్వవిధానం.



ఈ విధానాన్ని దురదృష్టవశాత్తు ప్రజలు అర్థంచేసుకోవడంలేదు" అని ఆయన అన్నాడు.

అదికాదు. ప్రభుత్వమే ప్రజల భావాలను అర్థం చేసుకోవడంలేదు. శ్రీ జోన్స్ అసలు విషయాన్ని చక్కగా బయటపెట్టాడు. దీన్ని ప్రతికక్షులు చక్కగా వుపయోగించుకోగలరు. ప్రజలు ఈ విషయాన్ని అర్థంచేసుకుంటే, ప్రభుత్వం ఎక్కడ వుందో అక్కడే వుంటుంది.

విల్సన్ ఇచ్చేవిధంగా వ్యవహరిస్తే, వచ్చే ఎన్నికలలో లేబర్‌పార్టీ ఓటమి పొందడం తథ్యమని ఒక లేబర్ ఎం.పి. నాతో అన్నాడు.

లేబర్ పార్టీవారుగాని, సోషల్ డెమొక్రాట్స్‌గాని, డెమొక్రాటిక్ సోషలిస్టులు గాని ఆత్మహత్యా పద్ధతులైన విధానాలను అవలంబిస్తున్నారు. ప్రపంచంలో ఏ దేశమైనా చూడండి - ఫ్రాన్సు, జర్మనీ ఇటలీ, ఇండియా - వీరు ఒకప్పుడు వున్నప్పటి సంఖ్యలో ఇప్పుడు వచ్చే అంతు కూడా లేదు.

ఫతేసింగ్‌తో సమావేశం

ఇటీవల ఒక భారతీయ మిత్రుని ఇంట్లో జరిగిన విందులో సంత్‌ఫతేసింగ్‌ను కలుసుకోవడం జరిగింది. ఆ సమావేశంలో యూరోపియన్‌ను నేను ఒక్కదాన్నే; ఒకేఒక మహిళను కూడా నేనే. వారందరు నన్ను తనలో ఒక వ్యక్తిగా పరిగణించారు. ఈ లక్షణం ఒక్క భారతీయులకే వుంది. మరెవ్వరికీ లేదు.

సంత్ సంత్‌సింగ్ ఇంగ్లీషులో మాట్లాడలేదు. అయినప్పటికీ, ఆయన వాలకం చిరుపప్పుతో, వాత్సల్యంలో చూశారు. అక్కడ జరిగిన చర్చలను ఇంగ్లీషులోకి అనువదించి, ఆయన భార్య దర్శి శ్రీ అర్జున్‌సింగ్ బుద్ధిరాజు చెప్పగా ఆయన పెద్దగా నవ్వుతూ వచ్చారు.

"శాంతివాదులైన మీకు శక్తి ఎందు"కని నేను ఆయనను ప్రశ్నించాను. నాను శాంతివాదినే అయినప్పటికీ, నాను పోరాటం జరపక తప్పనిస్థితిలోపడితే, అందుకు సిద్ధంగా వుండాలిగదా! అని ఆయన అన్నాడు. కాంట్రడిక్షన్ కిబ్బుల మత విశ్వాసైక కృపాణాన్ని ఆయన ధరించాడు.

ఈ నాయకునిలోని నిరాడంబరత్వం, మానవత్వం నన్ను ఆకర్షించాయి. పండిత్ నెహ్రూ మేధావంతుడు. అయితే, ఆయనలోకూడా ఈగుణగణాలే వున్నాయి. గాంధీజీని నేను స్వయంగా సందర్శించలేదుగాని, ఆయనలో కూడా ఈ గుణాలుండేవని చెబుతారు. అదే ఆయన ఆకర్షణ.

బహుశా సంత్‌జీ కూడా ఇదే శక్తిని తాను కలుసుకున్న బ్రిటిష్ వారిపై ప్రయోగించి వుంటాడు.

బర్మింగ్ హామ్‌లో కిబ్బుల సంఖ్య అధికం. అయితే వారు తమ గడ్డాలను చక్కగా గొరుక్కొని, తలపాగా ధరించడం మానివేస్తేగాని వారిని ఇన్సు ద్రయవర్గులుగాను, కండక్టర్లుగాను చేర్చుకోవకూడదని బర్మింగ్‌హామ్ మునిసిపల్ కౌన్సిల్ తీర్మానించింది.

కాని, మొన్న సంత్‌ఫతేసింగ్ కౌన్సిల్ సభ్యులతో మాట్లాడిన తర్వాత కిబ్బుల గడ్డాలపై, తలపాగలపైగల ఈ ఒత్తిడం తొలగిపోయింది. కొన్ని బ్రిటిష్ పత్రికలు-ముఖ్యంగా "టైమ్స్", "గార్డియన్"-ఒత్తిడం రద్దును సమర్థించాయి.

దీన్ని పాటించడానికి సంత్‌జీలోని మానవతా గుణగణాలే కారణమవడం విస్మందేహం.

విద్యారంగంలో ఆంధ్రప్రదేశ్ — నాడు, నేడు

స్వాతంత్ర్యం సిద్ధించిన అనంతరం మనం సాధించిన విద్యాభివృద్ధి మహత్తరమైనది. ప్రాథమిక విద్యకొరకు అవిభక్త మద్రాసు రాష్ట్రంలో 1920 నాటి విద్యాపథకం, తెలంగాణా ప్రాంతాలలో 1952 నాటి మరొక చట్టము అమలులో ఉన్నది. ఈ రెంటిని 1961 లో ఆంధ్రప్రదేశ్ ప్రాథమిక విద్యాచట్టంగా సమన్వయించడం జరిగింది. దీనివల్ల 1961-62 సంవత్సరంలో 6-7 సంవత్సరాల వయస్సుగల బాలబాలికలకు సార్వజనీన ప్రాథమిక విద్య అమలులోకి వచ్చినది. ఈ పథకం క్రమేణా విస్తృతం చేయడంవల్ల 6-11 సంవత్సరాల మధ్య వయస్సుగల పిల్లలను ఈ చట్టం కిందికి తేవడం జరిగింది.

ఈనాడు ఆంధ్రప్రదేశ్‌లో బాలికలకు హెచ్.ఎస్.సి. లేక ఎస్.ఎస్.ఎల్.సి. వరకు, బాలురకు ఎస్.ఎస్.సి. వరకు తరగతివరకు జాతి, మత, వర్ణ అంతస్తు వివక్షత లేకుండా ఉచిత విద్య అమలులో ఉంది. 14 సంవత్సరాలలోపు వయస్సు గల పిల్లలకు విద్య గరపాలన్న భారత రాజ్యాంగంలోని సూత్రాన్ని ఆంధ్రప్రదేశ్ అమలులో పెట్టింది.

1956-57 సంవత్సరంలో 24.8 లక్షల విద్యార్థులతో 29.093 ప్రాథమిక పాఠశాలలుండగా, ప్రస్తుతం 31.9 లక్షల విద్యార్థులతో 37.776 ప్రాథమిక పాఠశాలలున్నాయి. 1956-57 సంవత్సరంలో 1062 ఉన్నత పాఠశాలలుండగా, ప్రస్తుతం 4338 ఉన్నత పాఠశాలలున్నాయి. ఉన్నత పాఠశాలలలో విద్యార్థుల సంఖ్యకూడా 4.8 లక్షల నుంచి 14.97 లక్షలకు పెరిగింది. ఇదే కాలంలో ఉపాధ్యాయుల సంఖ్యకూడా 20 వేలనుంచి 53 వేలకు పెరిగింది.

మన రాష్ట్రంలో వయోజన విద్యకు, స్త్రీ విద్యకు, పిల్లలాగులకు విద్య గంపుటకు ప్రత్యేక ఏర్పాట్లు జరిగినవి. వయోజనవిద్య కొరకు ప్రొద్దుటూరు సంచార తరగతి సమితిలోను, అనంతపురం జిల్లాలోని కొడిగెనహళ్ళి సంచార తరగతి సమితిలోను, మహబూబ్‌నగర్ జిల్లాలోని అచ్చంపేట సంచార తరగతి సమితిలను, మహారాష్ట్రంలోని గ్రామ శిక్షణ మోహిన్‌స్థాంలో పైలట్ ప్రాజెక్టుల ప్రారంభించబడినవి. 412 బాలురతో 65 బాలికలతో ఎనిమిది వికలాంగుల పాఠశాలలున్నాయి. గ్రామీణ ప్రాంతాలలో పనిచేసే ఉపాధ్యాయులకు కొరకు 551 విశ్రాంతి గృహాలు కట్టడం జరుగుతోంది. పేదసుకబడిన జాతులు, షెడ్యూల్డు జాతులకు చెందిన విద్యార్థులకు వివిధ పథకాల క్రింద విద్యార్థి వేతనం విస్తరించడం జరుగుతోంది. ఈ నాడు కేంద్ర ప్రభుత్వం నుంచి గాని, రాష్ట్ర ప్రభుత్వం నుంచిగాని విద్యార్థి వేతనం పొందనివారు ఈ జాతులలో లేరనే చెప్పవలసి వుంటుంది.

ప్రతిభావంతులైన ఎస్.ఎస్.ఎల్.సి. హెచ్.ఎస్.సి. విద్యార్థులకు ప్రత్యేక విద్యార్థి వేతనాల నివ్వడం ఆంధ్రప్రదేశ్‌లో వేరొకగమనార్హమైన విషయం. అలా ఉన్నత ప్రమాణాలు కలవారికు, పరిశోధకులు, గ్రాంటు ఇవ్వడం జరుగుతోంది.

ఇతర రాష్ట్రాలలో వలెగాక, ఆంధ్రప్రదేశ్‌లో పాఠ్యపుస్తకాలను జాతీయం చేయడం జరిగింది. ఈ పుస్తకాలను అచ్చువేయడానికి ఒక ముద్రణాలయం కూడా ఏర్పాటు చేయడం జరిగింది.

విద్యాశాఖ పాలనా విషయంలో జిల్లా స్థాయిలో పునర్వ్యవస్థీకరణ జరిగింది. ప్రస్తుతం ప్రాంతీయ "డిప్యూటీ డైరెక్టర్ హోదాగల విద్యాధికారి ప్రతి జిల్లాలో వున్నాడు. అతని క్రింద గెజెటెడ్ ఇన్‌స్పెక్టర్స్ అనబడే ఇద్దరు ఉద్యోగులు విద్యా ప్రమాణ పర్యవేక్షణకొరకు నియమిస్తారు. మండల స్థాయిలో డిప్యూటీ ఇన్‌స్పెక్టర్సు వుంటారు. వీరు ఇన్‌స్పెక్టర్స్" తరచు పర్యటిస్తూ పూర్తికాలాన్ని పనియోగిస్తుంటారు. ఉన్నత విద్య, వైద్య, ప్రాథమిక విద్యావిషయాలకు ప్రత్యేక శ్రద్ధ వహించడం నిమిత్తం, విద్యాశాఖ డైరెక్టరేటుకూడా డైరెక్టర్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్, డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ ఇన్‌స్ట్రక్షన్‌గా విభజించడం జరిగింది.

ఉన్నత విద్య

ఉన్నత విద్యాస్థాయిలోకూడా గణనీయంగా ప్రగతి సాధించడం జరిగింది. సాధారణ విద్యకొరకు పోలేజీలు 1947లో 27 వుంటే, ప్రస్తుతం 85 వున్నాయి. ఇవిగాక 18 రాత్రి కళాశాలలున్నాయి. మరి టీచర్స్ కాలేజీలు రెండునుంచి 93, ప్రాచ్యకళాశాలలు 10 నుంచి 201, వైద్యకళాశాలలు మూడునుంచి 33, ఇంజనీరింగ్ కాలేజీలు 3 నుంచి 7 కు పెరిగినవి. 1947 సంవత్సరానికి పూర్వం వెటర్నరీ కాలేజీలు గాని, అగ్రికల్చరల్ కాలేజీలు గాని, న్యూసైన్స్ కాలేజీలు ఒక్కటికూడా లేవు. ప్రస్తుతం మూడు అగ్రికల్చరల్ కాలేజీలు, రెండు వెటర్నరీ కాలేజీలు, ఒక న్యూసైన్స్ కాలేజీ వున్నాయి. కాలేజీలలో 1956 — 57 సంవత్సరంలో 47 వేలమంది విద్యార్థులుంటే 1965-66 లో ఈ సంఖ్య 64 వేలకు పెరిగింది. వృత్తి విద్య గరపే కాలేజీలలో మహత్తరమైన అభివృద్ధి జరిగింది. 1956-57 లో 2900 విద్యార్థులుండగా, 1965-66 లో వీరిసంఖ్య 16,260. ప్రస్తుతం రాష్ట్రంలో 112 కాలేజీలు ఉన్నాయి. కాలేజీలేని జిల్లాలేకుండా అంధ్రప్రాంతంలోని 11 జిల్లాలలో ఎనిమిది జిల్లాలలోను, తెలంగాణా ప్రాంతంలో కొమ్మిది జిల్లాలలో నాలుగు స్త్రీలకోసం ప్రత్యేకంగా కాలేజీలు ఉన్నాయి. ఇవిగాక ప్రతి యూనివర్సిటీ ప్రాంతంలోను, యూనివర్సిటీ అవరణ బయట ఒక్కొక్క పోస్టుగ్రాడ్యుయేట్ సెంటరుపెట్టే ప్రయత్నం జరుగుతోంది.

సాంకేతిక విద్య

స్వాతంత్ర్యానంతరం సాంకేతిక విద్యలలో అద్భుతమైన ప్రగతి సాధించాము. 1946 నాటికి ఆంధ్ర ప్రాంతంలో రెండు ఇంజనీరింగ్ కాలేజీలు, ఒకటి కాకినాడలోను, రెండవది అనంతపురంలోను, రెండు పాలిటెక్నిక్ కాలేజీలు, ఒకటి అనంతపురంలోను, రెండవది విశాఖపట్నంలోను వున్నాయి. పూర్వపు హైదరాబాదు రాష్ట్రంలోని తెలంగాణా ప్రాంతంలో మొట్టమొదటి ఇండస్ట్రియల్ స్కూలు 1860 లో ప్రారంభించబడినది. 1951 నాటికి వాటి సంఖ్య అరిందికి పెరిగింది. ఈనాడు ఇరవయిరెండు ప్రతిజిల్లాలోను ఒక పాలిటెక్నిక్ కాలేజీ కలదు. రెండవ సంవత్సర ప్రవేశాకాలంలో డిగ్రీస్థాయిలో 5, డిప్లొమా స్థాయిలో 15, సర్టిఫికేటు స్థాయిలో 5 సంస్థలు ప్రారంభించబడినవి. హైదరాబాద్‌లో లలిత కళలు, వాస్తుశాస్త్రం, ఆర్కిటెక్చరు బోధించే కళాశాల ఒకటి వుంది. ఈ సంస్థలలో 5 సంవత్సరాల డిప్లొమా కోర్సుకు శిక్షణ ఇవ్వడం జరుగుతోంది. దీనివల్ల డిగ్రీ కోర్సుకు సమానంగా పరిగణించడం జరిగింది.

బోధన విషయాలలో చెప్పుకోదగ్గ ప్రగతి సాధించడం జరిగింది. డాక్టర్ రాధాకృష్ణన్ కమిటీ సిఫారసు మేరకు పరిచయ పాఠ్య ఇంటర్ మీడియెట్ స్థానే పి.యు.సి. కోర్సు, మూడు సంవత్సరాల డిగ్రీ కోర్సు ప్రారంభించబడ్డాయి.

ఉస్మానియా విశ్వవిద్యాలయంలో 1955-56 లోను, ఆంధ్ర, వెంకటేశ్వర విశ్వవిద్యాలయాలలో 1956-57 లోను ఈ కోర్సులు ప్రవేశపెట్టడం జరిగింది. ఇంటర్‌మీడియెట్‌లో 150 లెక్చరర్స్ వుండగా, పి.యు.సి. లో 80 శాతగ్గించడం జరిగింది. దీనివల్ల లెక్చరర్స్ పరిశోధనా పత్రాలు సమర్పించవచ్చు. బి.ఎ. బి.ఎస్.సి., తరగతులలో మూడు ఆప్షన్స్ ప్రవేశపెట్టడం జరిగింది. బి.ఎస్.సి., బి.కాం తరగతులలో ప్రథమ భాగంలో ఒకేభాషైన భాషాధ్యయన ప్రవేశపెట్టడం జరిగింది.

కళ్ళవిద్యాలయం గ్రాంట్ల సంఘం వారు "యు.జి.సి." సిఫారసు మేరకు డాక్టర్ డి.ఎస్. రెడ్డి అధ్యక్షతన ఒక కమిటీని నియమించడం జరిగింది. ప్రభుత్వం అంగమిటీ నివేదికను ఆమోదించడం జరిగింది. దీనివల్ల కాలేజీలకు స్వేచ్ఛ నిశ్చయమైన రోడును ప్రభుత్వం ఖర్చుచేస్తుంది. ప్రైవేటు కాలేజీలకు లాబొరేటరీ గ్రాంటుక్రింద, ప్రతి సైన్సు విద్యార్థికి అయిదురూపాయల చొప్పున ఇవ్వడం జరుగుతుంది.

పబ్లిక్‌సర్వీస్ స్కూలులో డైరక్టరేట్ కోర్సెస్ ప్రవేశపెట్టడం జరిగింది. త్రిభాషా సూత్రాన్ని అమలు జరపడంలో మనరాష్ట్రం చాలాముందడుగువేసింది. మాతృభాషతోపాటు ఇంగ్లీషు, హిందీ, ప్రతి విద్యార్థి నేర్చుకోవడం జరుగుతోంది.

1964లో భారత ప్రభుత్వం నియమించిన విద్యా పథకం నివేదిక ఇటీవలే ప్రభుత్వానికి అందింది. పరిశీలనలో ఉంది.

ఆంధ్రప్రదేశ్‌లో విద్య గురించి ఏటా 30-35 కోట్ల రూపాయల అర్థంతో పని జరుగుతోంది. విద్య విషయంగా చాలా ముందుకు వచ్చిన రాష్ట్రాలలో ఆంధ్రప్రదేశ్ ఒకటి.

(ఆకాశవాణి సౌజన్యంతో)

పెత్తందారు — చెవుడువల్ల లాభం

జనవాక్యం

శిక్షణపొందిన గ్రామసేవకులకు నిరుద్యోగం

గ్రామాలను అభివృద్ధిపరచవలెననే ఉద్దేశంతో గ్రామసేవకులను నియమించారు. వీరి శిక్షణకాలం రెండు సంవత్సరాలు. శిక్షణ పూర్తిచేసినవారు ఉద్యోగాలు చేస్తున్నారు. కొందరు శిక్షణ పొందకుండా కూడా ఉద్యోగాలు చేస్తున్నారు. కొంతకాలం చేసిన పిదప వారిని శిక్షణా కేంద్రాలకు పంపుతున్నారు.

మేము నలభై నాలుగు మందిమి జిల్లాపరిషత్తులద్వారా ఉద్యోగాలు చేస్తూ రెండు సంవత్సరాల శిక్షణకు వెళ్ళాము. పిల్లలు ఒకచోట, మేము ఒకచోట వుండి రెండు సంవత్సరాల శిక్షణ పూర్తిచేసుకుని గతజూలై 14 న తేదీన శిక్షణకేంద్రం నుంచి బయటకు వచ్చాము. ఇంతవరకు మాకు ఉద్యోగాలు ఇవ్వలేదు. పంచాయతీశాఖనుంచి ఉత్తరపు జాబు వస్తేగాని మమ్మల్ని నియమించుకొనడానికి వీలులేదన్నట్టు తెలుస్తున్నది.

ప్రతి డిపార్టుమెంటులోను శిక్షణ పొందినదాకానే ఉద్యోగాలు ఇవ్వడం విధాయకం. దీనికి సంబంధించిన అధికారులు వెంటనే, శిక్షణపొంది దిక్కు తోచక వున్న గ్రామసేవకులకు ఉద్యోగాలు ఇవ్వించడవలసిందిగా ప్రార్థిస్తున్నాము.

ఎల్. రామారావు,
శిక్షణపొందిన గ్రామసేవకుడు,
బందరు, కృష్ణాజిల్లా.

ఏడవ తరగతి పరీక్షలు

ప్రభుత్వం సర్వజన సమన్వయ విద్యా పథకం అమలుపరించి ఏడవ తరగతికి గత సంవత్సరం రాష్ట్ర వ్యాప్తంగా కామన్ పరీక్షలను నిర్వహించాడు ఇంతిగ్రేటెడ్ విద్యా పథకంలో తలెత్తిన అనేక సమస్యలపైన ప్రభుత్వం వేటికి కూడా నిర్దుష్టమైన పరిష్కార మార్గాలను సూచించలేదు. అన్సర్ ప్రయోగశాల స్కూళ్ళకు తగిన పిల్లలు నియామకం జరుగలేదు. లక్షణాళ్ళకు హెడ్మాస్టర్లుగా ఎవరిని నియమించాలో ప్రభుత్వం స్పష్టమైన నిబంధనలనుగాని, ఒకే విధానాన్నిగాని అవలంబించడంలేదు, తెలుగు పండితుల నియామకం ఎక్కడ జరగలేదు. తెలుగు ప్రత్యేక సాహిత్యాంశం విషయమై స్పష్టమైన నిబంధన లేదు. హిందీ పండితులు లేరు. హిందీ పండితులు లేకపోవడం, ఆ విద్యార్థులకు ప్రమోషన్ల విషయంలో అన్యాయాలు మిగిలాయిందాడు. మరి పై తరగతులలో అవిద్యార్థులు హిందీని ఎలా అభ్యసించగలరు?

కొఠారి విద్యాకమిషన్ సెకండరీ విద్యా ప

"వియత్నాంలో అమెరికా నిగ్రహంతో వ్యవహరించగలదు"

అణుయుద్ధానికి దారితీసే చర్యలకు దిగబోదని డీన్ రస్క్ ప్రకటన

హానోయ్ సేనలు వైదొలగితే తాము ఉపసంహరించుకొనగలమని పునరుద్ఘాటన

వాషింగ్టన్, అక్టోబర్ 13—

వియత్నాంలో అమెరికా తన సైనికశక్తిని విగ్రహంతో ఉపయోగించగలదని, ప్రపంచ అణుయుద్ధం రాకుండా విచారించగలదని విదేశాంగమంత్రి డీన్ రస్క్ నిన్న ఇక్కడ హామీ నిచ్చారు.

వియత్నాంలో సైనిక చర్యలను అమెరికా ఉపసంహరించుకొనాలని వాదించే వారిని, యుద్ధానికి త్వరలో స్వస్తిచెప్పడానికి అమెరికా తన శక్తివంతా ఉపయోగించాలని వాదించేవారికి రస్క్ ఓకటంగా విమర్శించారు.

ఉత్తరవియత్నాం దురాక్రమణ జరుపుతున్నందువల్లనే అమెరికా సేనలు దక్షిణ వియత్నాంలో వుండవలసి వచ్చిందని రస్క్ చెప్పారు.

ద్వితీయ ప్రపంచ యుద్ధానికి దారితీసిన పొరపాట్లను విస్మరించడం మంచిదికాదని ఆయన అన్నారు.

ద్వితీయ ప్రపంచ యుద్ధకాలంలో అమెరికా సర్వసేనానిగా పనిచేసిన జనరల్ జార్జ్ సి. మార్షల్ మృత్యుర్థం జరిగిన ఒక కూటమిలో రస్క్ ప్రపంచగ్రస్తం కావడం వియత్నాంలో అవసరమైనదానికంటె ఎక్కువ సైన్యాన్ని ఉపయోగించడం మంచిదికాదని హెచ్చరించారు.

రస్క్ తన ప్రసంగంలో ఇంకా ఇలా అన్నారు:

రెండు దశాబ్దాల క్రితం కంటె ఇప్పుడు కూడా మొత్తం జగాన్ని విధిమీద ఆధారపడి కొంతమంది కోరుకున్నారు.

"ఇది ప్రమాదకరమైనది. అలాంటి యుద్ధం తత్ఫలితం యుద్ధానికి దారితీయవచ్చు. దూరక్రమణను ప్రతిఘటించడానికి అవసరమైన జగాన్ని మాత్రమే వినియోగించడం సమంజసం.

"మనిషి జనరల్ అసెంబ్లీలో కదలిక మూలం అమెరికా చేసిన ప్రతిపాదనను స్వీకరించుకుంటూ హానోయ్ చేసిన ప్రకటన తుది ప్రకటనగా అమెరికా పరిగణించడం లేదు.

అమెరికా ప్రతిపాదనలను విశ్వాసాత్మకమైన సమాధానం భాగమని అనిపిస్తున్నాయి. ఆ ప్రతిపాదనలపై జాగ్రత్తగా తర్కించడానికి అమెరికా సంసిద్ధంగా వుంది.

"అగ్నేయాసియా భద్రతను దాని కోసం పరిష్కరించాలి గాని. అమెరికా అధిక్రమణం ఆ ప్రాంతంపై దుష్ఫలం గాని అమెరికా ఆలోచించడంలేదు.

ఉత్తర వియత్నాం మంచి ప్రవేశించిన పైనికులు, ఆయుధాలు వ్యవధేశం తరలి వెళ్ళినప్పుడు మాత్రమే వియత్నాం నుంచి అమెరికా వైదొలగడం సంభవించుకొంటుంది.

"అగ్నేయాసియా, ముఖ్యంగా దక్షిణ వియత్నాం తక్షణ అమెరికాకోసమో కమ్యూనిస్టేతర ప్రపంచానికి అంత ముఖ్యమైనదిగా వ్యక్తీకరణ కెనెడీ పరిగణించకపోతే కొంతమంది వాదిస్తున్నారు.

"అయినప్పటికీ ఆ ప్రాంతం మీద పున్న పక్షంలో వాటిని అక్కడ తన విదేశాంగ మంత్రికి ఎప్పుడూ చెప్పలేదు".

కాష్మెంట్ ఒప్పందంపట్ల అమెరికా హర్షం

కాష్మెంట్‌లో ఇండియా, పాకిస్తాన్ సమావేశాన్ని ఏర్పాటుచేయడంలో రష్యా కృతకృత్యురాలు కావడం పట్ల సంతోషకరమని ఆయన అన్నారు.

యుద్ధాన్ని విరోధించడంలోను, యుద్ధ విరమణ సాధనలోను, వివాదం పరిష్కారంలోను ఏ దేశాన్ని విజయం పొందినా అమెరికాకు హర్షదాయకమేనని ఆయన అన్నారు.

అరబ్ రిపబ్లిక్ విదేశాంగమంత్రి విజ్ఞప్తి

న్యూయార్క్, అక్టోబర్ 13— వియత్నాంలో శాంతి సాధనకు తొలి చర్యగా ఉత్తర వియత్నాంపై విమానదాడులను నిలిపివేయడం, వెంటనే కదిలివేయాలని అరబ్ రిపబ్లిక్ విదేశాంగమంత్రి శ్రీ మహమ్మద్ రియాద్ సమితి జనరల్ అసెంబ్లీలో విజ్ఞప్తి చేశారు.

వెలువరివారి జోక్యం లేకుండా వియత్నాం ప్రజలకు స్వయం నిర్ణయాధికారం హక్కు వుండాలని, వియత్నాం నుంచి విదేశ సేనలన్నిటిని ఉపసంహరించుకొనాలని అయన వాదించారు.

1954, 1962 జెనీవా ఒప్పందాలను అమలు జరపాలని, దక్షిణవియత్నాం జాతీయ విమోచన సంఘటనను గుర్తించాలని కూడా రియాద్ చెప్పారు.

మెకొనమారా హత్యకు గెరిల్లాల పథకం: పత్రాల స్వాధీనం

సైగాన్, అక్టోబర్ 13 — అమెరికా రక్షణ మంత్రి రాబర్ట్ మెక్‌నమారా ఇక్కడ వున్నప్పుడు ఆయనను హత్యచేయడానికి వియత్నాంగ్ గెరిల్లాలు రూపొందించిన పథకానికి సంబంధించిన పత్రాలను దక్షిణ వియత్నాం పోలీసులు స్వాధీనంచేసుకొన్నట్లు చెప్పారు.

రాబర్టు మెక్‌నమారా సైగాన్ రావడానికి కొద్ది గంటలకు నిలుపుగా ఆయన హత్యకు ఒక పథకాన్ని విరచించారు.

అమెరికానుంచి అదనపు సేనల రాక

రాబర్టు మెక్‌నమారా పర్యటన సందర్భంలో రక్షణ ఏర్పాట్లను కట్టుదిట్టం చేయడానికి అమెరికానుంచి అదనంగా నాలుగు వేల మందిని పంపించడం జరుగుతుందని వారి మొత్తం అమెరికాకు సైనికుల సంఖ్య 323 వేలకు పెరిగింది.

మెకొంగ్ నదీ మైదానంపై గెరిల్లాల దాడి

ఇక్కడకు దక్షిణంగావున్న మెకొంగ్ నదీమైదానం ప్రాంతంపై వియత్నాంగ్ గెరిల్లాలు అకస్మాత్తుగా మోర్టార్లతో దాడిచేశారు.

నెదురుమదురుగావున్న దక్షిణవియత్నాంగ్ కేంద్రాలపై విన్న గెరిల్లాలు దాడిచేశారు.

అమెరికన్ విమానం కూల్చివేత

నిన్న గెరిల్లా స్థావరాలపై దాడిచేస్తుండగా అమెరికన్ సూపర్‌సానిక్ సైబర్ విమానం కూలిపోయింది. నిల్చింది మాత్రం నురక్షితంగా బయటపడ్డారు.

31 మంది గెరిల్లాల మృతి

నిన్న మూడుసార్లు జరిగిన పోరాటాలలో 31 మంది గెరిల్లాలు మరణించినట్లు అధికారిక్యా ప్రకటించారు.

దక్షిణ వియత్నాం సేనలకు పెద్దనష్ట లేవీ లేవని కూడా వారు చెప్పారు.

సోవియెట్ నాయకులపై చైనా ఆరోపణలు

వియత్నాం విషయంలో అమెరికన్ అధికారులతో సోవియెట్ నాయకులు జరుపుతున్న చర్చలనుగురించి చైనా నాయకులు ప్రస్తావిస్తూ రష్యన్‌నాయకులు ద్వంద వైఖరి అవలంబిస్తున్నారని ఆరోపించారు.

హానోయ్ ప్రకటన

వియత్నాం సమస్యలో జోక్యంచేసుకునే హక్కు ఐక్యరాజ్యసమితికి లేదన్న అభిప్రాయాన్ని ఉత్తర వియత్నాం విన్న పునరుద్ఘాటించింది.

ఉత్తర వియత్నాం ఉపప్రధాని గుయెన్ టుత్రన్ బ్రిటిష్ అధికారుల గౌరవార్థం మొన్న రాత్రి జరిగిన విందులో ఈ విషయాన్ని చెప్పినట్లు ఉత్తర వియత్నాం వార్తా సంస్థ తెలియజేసింది.

ఇండొనీసియా విదేశాంగ మంత్రి ప్రకటన

వియత్నాం ప్రెసిడెంట్ హెర్డినాండ్ మార్కోస్ మాటపై వియత్నాం శాంతి ప్రతిపాదనలను గురించి హానోయిలో చర్చలు జరిపే విషయాన్ని గురించి తాము ఆలోచిస్తున్నామని ఇండొనీసియా విదేశాంగమంత్రి డాక్టర్ మాలిక్ చెప్పారు.

మెకొనమారాచే అమెరికా యుద్ధనౌక సందర్శన

అమెరికా రక్షణమంత్రి రాబర్టు మెక్‌నమారా నిన్న అర్ధరాత్రి నౌకాశ్రయమైన ఇక్కడ అరిస్కా నౌకను సందర్శించారు.

కోసిగిన్‌తో గోములా చర్చలు

మాస్కో, అక్టోబర్ 13 — పోలిష్ కమ్యూనిస్టు పార్టీ నాయకుడు గోములా, సోవియెట్ ప్రధాని కోసిగిన్‌ల కీలక సమావేశాలు రష్యన్ రాజధానిలో నిన్న వెళ్ళారు. వారు అక్కడ రెండు రోజుల పాటు తమ చర్చలను కొనసాగించగలరని అనుకొంటున్నారు.

వారు తిరిగి శుక్రవారం మాస్కో రావలసి వుంది.

సోవియెట్ కమ్యూనిస్టుపార్టీ ప్రధానకార్యదర్శి బ్రెజ్నెవ్‌తో శ్రీ గోములా చైనా, యూరప్ భేదంతో అర్థికసమస్యలను గురించి చర్చలు సాగించారు.

బెంగుళూరులోని గవర్నమెంట్ ఎలక్ట్రిక్ ఫ్యాక్టరీలో వెయ్యవ మోటార్ ఉత్పత్తి అయినట్లు తెలియజేయబడింది.

నేపాల్ పర్యటనలో ప్రధాని ఇందిరా గాంధీకి ఖట్మండూ నగర పంచాయత్ తరపున ఉపాధ్యక్షుడు శ్రీ తారావీర్ సింగా కామకార్ పౌర సన్మాన పత్రం సమర్పిస్తున్న దృశ్యం. కుడి చివర వున్నవారు నేపాల్ ప్రధాని శ్రీ భాసా

కంబోడియాలో జాకీర్ హుస్సేన్

నాంకెన్, అక్టోబర్ 13 — ఇండియా ఉపరాష్ట్రపతి డాక్టర్ జాకీర్‌హుస్సేన్ కంబోడియాలో మూడు రోజుల పాటు పర్యటించే నిమిత్తం మొన్న ఇక్కడికి వచ్చారు. అయనకు విమానాశ్రయం వద్ద ప్రధాని కరోడమ్ కంతోర్, ఇతర ఉన్నతాధికారులు స్వాగతమిచ్చారు.

ఇండియాతో వృద్ధతరమైన స్నేహ, మత సంబంధాలు గల కంబోడియాను సందర్శించాలన్న తన చిరకాలవాంఛ ఈ నాటికి నెరవేరినందుకు సంతోషిస్తున్నానని డాక్టర్ జాకీర్ హుస్సేన్ అన్నారు.

ప్రధాని కంతోర్ డాక్టర్ హుస్సేన్‌కు స్వాగతం చెబుతూ అమెరికా వియత్నాంపై దుర్యాత్మకమైన యుద్ధాన్ని విరమించిందని అన్నారు.

డాక్టర్ హుస్సేన్ రాకతో ఇండియా, కంబోడియాల మధ్యగల స్నేహసంబంధాలు దృఢంకాగలవని. ఆసియా రాజ్యాల స్వాతంత్ర్యపరిరక్షణకు సమష్టి కార్యాచరణకు దారితీయగలదని కంబోడియా ప్రధాని అభిప్రాయం వెలిబుచ్చారు.

బ్యాంకాక్‌లో విడ్కోలు

బ్యాంకాక్ విమానాశ్రయంలో డాక్టరు హుస్సేన్‌కు థాయ్‌లాండ్ ప్రధాని థానోంకిట్టికచోన్ విడ్కోలు చెప్పారు. శాంతి సాధన విషయంలో ఇండియా, థాయ్‌లాండ్ లక్ష్యం ఒక్కటేనని ఆయన అన్నారు. ఆర్థిక, సాంస్కృతిక, వాణిజ్య రంగాలలో ఇండియా, థాయ్‌లాండ్ పరస్పరం సహకరించుకొనగలవని ఆయన చెప్పారు.

మలేసియాలో డాక్టరేట్ డిగ్రీ ప్రదానం

ఇండియా ఉపరాష్ట్రపతి జాకీర్‌హుస్సేన్ మలేసియా వచ్చినప్పుడు ఆయనకు న్యాయశాస్త్రంలో గౌరవ డాక్టరేట్ డిగ్రీ యివ్వడానికి నిన్నాహాలు జరుగుతున్నాయి. అక్టోబర్ 20వ తేదీన జరుగనున్న ప్రత్యేకమైన ఉత్సవంలో మలేసియా యూనివర్సిటీ ఛాన్సలర్ టుంకు అబ్దుల్ రహమాన్ స్వయంగా శ్రీ జాకీర్ హుస్సేన్‌కు ఈ బిరుదప్రదానం చేస్తారు.

నేడే సింగపూర్ రాక

సింగపూర్, అక్టోబర్ 13 — రేపు ఇక్కడకు రానున్న భారత ఉపరాష్ట్రపతి డాక్టర్ జాకీర్ హుస్సేన్‌కు మనస్వాగతం చెప్పడానికి సన్నాహాలు పూర్తిఅయినవి.

డాక్టర్ జాకీర్ హుస్సేన్ సింగపూర్‌లో మూడు రోజులపాటు పర్యటిస్తారు.

విమానాశ్రయంనుంచి డాక్టర్ జాకీర్ బసచేసే తదనంతరకు గల ఏడు మైళ్ళ రోడ్డును భారత, సింగపూర్ పతాకాలతో అలంకరించారు.

సింగపూర్‌లో డాక్టర్ జాకీర్ హుస్సేన్ కార్యక్రమం పూర్తి వివరాలను నిన్న ప్రకటించారు.

డాక్టర్ జాకీర్ హుస్సేన్ ఇక్కడ జరపవచ్చిన వెంటనే సింగపూర్ ప్రెసిడెంట్ యూసఫ్ ఇషాక్‌ను కలుసుకొంటారు. ఆ సాయంత్రం సింగపూర్ పార్లమెంటుభవనాన్ని సందర్శించేందుకు వస్తానని హామీ ఇచ్చారు.

ఖట్మండూలో నేపాల్ రాజదంపతులు తన గౌరవార్థం చేసిన విందులో ప్రసంగిస్తున్న ప్రధాని ఇందిరాగాంధి

రాష్ట్రంపట్ల కేంద్రప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి

'ఆంధ్రబంద్' ప్రజల దృష్టికి తీసుకురాగలదని నాగిరెడ్డి వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు 13— ఈ నెలాఖరులో నిర్వహించ బడనున్న "ఆంధ్రబంద్" గతమూడు ప్రణాళికలలో కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రయోజనాలను నిర్లక్ష్యం చేసిందనే విషయాన్ని బహిర్గతం చేయగలదని అతివాద కమ్యూనిస్టు నాయకుడు శ్రీ టి. నాగిరెడ్డి నేడిక్కడ ప్రకటించారు.

వ్యవసాయ, పారిశ్రామిక, విద్యుత్ శక్తి రంగాలన్నిటిలోను రాష్ట్ర ప్రయోజనాలనిర్లక్ష్యంచేయబడ్డాయని ఆయన అన్నారు. ఫలితంగా తలసరి విద్యుచ్ఛక్తి ఉత్పత్తి ఆంధ్రలో మిగతా రాష్ట్రాలకంటే తక్కువగా ఉన్నట్లు తెలుస్తున్నది. కేంద్ర ప్రభుత్వం నిధులవినియోగమైన సమయంలో విరివిగా డబ్బు దుర్వ్యయం చేస్తున్నదని. అనవసరమైన వాటిమీద ముఖ్యంగా విద్యుచ్ఛక్తి వనరుల మీద తగినంత వ్యయం చేయడంలేదని శ్రీ నాగిరెడ్డి అన్నారు. చతుర్థ ప్రణాళికలో కూడా పరిస్థితులు ఏమాత్రం మెరుగుపడబోవడంలేదని శ్రీ నాగిరెడ్డి అన్నారు.

రాష్ట్ర చతుర్థ ప్రణాళిక 850 కోట్లకంటె ఎక్కువ ఉండబోవడం లేదని శ్రీ నాగిరెడ్డి అన్నారు. రాష్ట్ర వనరులు 140 కోట్లు ఉంటాయని కేంద్ర సహాయం 35 నుంచి 50శాతం వరకు ఉంటుందని ఆయన అన్నారు. వీటన్నిటి ఫలితంగా నాగార్జునసాగర్, తుంగభద్ర ఎగువ కాలువ పనులు ప్రతిష్ఠంభన ఏర్పడగలదని ఆయన అన్నారు.

కేరళప్రజల్ కాంగ్రెసు కమిటీ అక్టోబర్ 12వ తేదీన ఒక ప్రకటనచేస్తూ మాజీ శాసన సభ్యుడు శ్రీ ఆర్. రఘుపణికర్ తిరిగి కాంగ్రెసులో చేరినట్లు తెలియజేసింది.

ఎన్నికల పొత్తుపై పి. ఎస్. పి. విధానం

ఎస్.ఎస్.పి. నాయకుడు శ్రీ లిమాయే విమర్శ

న్యూఢిల్లీ, అక్టోబర్ 13—

ఎన్నికల పర్దుబాటుపై ప్రజాసోషలిస్టు పార్టీ ప్రకటించిన నూతన విధానాన్ని సంయుక్త సోషలిస్టు పార్టీ పార్లమెంటరీ బోర్డు చైర్మన్ శ్రీ మధులిమాయే తీవ్రంగా విమర్శించారు.

ఎన్నికల ఒప్పందాలను జిల్లా స్థాయిలో పి. ఎస్. పి. నిర్ణయించాలని మాచిందడం ద్వారా తమ పార్టీ అగ్రనాయకులు రాబోయే ఎన్నికలలో గెలుపొందడానికి మార్గం సుగమం చేసుకొన్నవని శ్రీ మధులిమాయె వర్ణించారు.

కొన్ని జిల్లాలలో ఎస్. ఎస్. పి. నాయకులు పోటీ పెట్టాలని పి. ఎస్. పి. యోచిస్తున్నట్లు ఆయన ఆరోపించారు.

ఇదే విత్తుగడను ఇరువైపు అవలంబించవచ్చునని నేను హెచ్చరిస్తున్నాను" అని శ్రీ మధులిమాయె అన్నారు.

ప్రతిపక్షం మధ్య ఎన్నికల ఒప్పందం జరగాలని ముందుగా పి. ఎస్. పి. అంగీకరించాలని. ఈ మార్గాన్ని అనుసరించాలని. ఆయన ప్రకటన వారితో మాట్లాడుతూ అన్నారు. ఎన్నికల పర్దుబాట్లకు సంబంధించిన పూర్తి వివరాలను రాష్ట్రస్థాయిలో ఇతర ప్రతిపక్షాలమధ్య జరుగుతున్నట్లు దూరాలోచించ వచ్చునని ఆయన అన్నారు.

అసంతృప్తిగా వున్న రాష్ట్రాలలో ఎన్నికల పర్దుబాట్లకు సమ్మతించడం, అనవసరంగా వున్న ప్రాంతాలలో అందుకు విముఖత ప్రదర్శించడం రాజకీయ పార్టీకి విజ్ఞతకాదని ఆయన అన్నారు.

పోటీలను ఓట్లు చీలకుండా చేసే చర్యలను గురించి కొంతకాలంక్రితం తాను శ్రీ హెచ్. వి. కామత్ చర్చించామ. పోటీలు ఓట్ల విషయంలో బేధాభిప్రాయాలువచ్చిన పక్షంలో ఆ వివాదాన్ని ఉభయులకు సమ్మతమైన మధ్యవర్తికి వివేదించాలని నిర్ణయించామని ఆయన అన్నారు.

ఎన్నికల పర్దుబాట్లపై మాత్రప్రాయంగా అంగీకారానికి రావడానికిముందుగా శ్రీ కామత్, ఎస్. ఎస్. పి. అధ్యక్షుల జాబితాను చూడగోరారని శ్రీ మధులిమాయె అన్నారు. ఇప్పుడు కొత్త విధానాన్ని పి. ఎస్. పి. చేపట్టినదని విమర్శించారు.

ఉత్తరప్రదేశ్‌లో దుర్భిక్ష పరిస్థితి

వందకోట్లకుపైగా నష్టమని అధికారుల అంచనా

లక్నో, అక్టోబర్ 13— తీవ్ర దుర్భిక్షానికి గురిఅయిన ఉత్తరప్రదేశ్‌లోని ఏడు తూర్పు జిల్లాలలో పరిస్థితి పూర్తిగా దెబ్బతిన్నట్లు అధికారిక్యా ప్రకటించాయి.

రాబీ పంట పరిస్థితి కూడా ఈ జిల్లాలలో ఆశాజనకంగా లేదు. ఆగస్టు నెలనుంచి ఇంతవరకు ఆ ప్రాంతంలో వర్షం లేదు.

రీహాంద్ రిజర్వాయర్‌లో కడవిన పంట తుర్రంకంటె ఇప్పుడు 22 అడుగుల నీటి మట్టం తక్కువగా వున్నది.

110 కోట్ల రూపాయల నష్టం సంభవించినదని అధికార ప్రతినిధి అంచనా వేశారు. 75 గ్రామాలు దుర్భిక్షంవల్ల దెబ్బతిన్నాయి.

కాంగ్రెసుకు ప్రత్యామ్నాయ పార్టీ

జనసంఘం అధ్యక్షుని వివరణ

పూనా, అక్టోబర్ 13 — దేశంలో ప్రజలిచ్చిన అవకాశాన్ని సైరాన్య వాతావరణానికి 20 సంవత్సరాల కాంగ్రెసు పరిపాలన కారణమని అని భారత జనసంఘం అధ్యక్షుడు శ్రీ బాలరాజ్ మధోక్ నిన్న వ్యాఖ్యానించారు.

ప్రజాస్వామ్య పద్ధతులద్వారా కాంగ్రెసు పరిపాలనను అంతమొందించాలని, ఈ విధంగా జరగనివక్షంలో నియంతృత్వం ఏర్పడగలదని ఆయన హెచ్చరించారు.

ప్రతిపక్షాలన్నింటిలోను జనసంఘం ఒక్కటే ప్రజలకు సంతృప్తికరమైన ప్రత్యామ్నాయ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగలదని ఆయన అన్నారు.

"స్వతంత్రపార్టీకి ప్రజలతో సంబంధం లేదు. సంస్థ బలపడలేదు. పి. ఎస్. పి., ఎస్. ఎస్. పి.లు కాంగ్రెసునుంచి వీలిపోయి ఏర్పడిన పార్టీలు. కమ్యూనిస్టు పార్టీలు జాతీయ వ్యతిరేక పార్టీలు" అని ఆయన అన్నారు. కాంగ్రెసు అసమర్థతకి అలవట్టు అయినదని ఆయన విమర్శించారు.

జాలార్పేట సమీపాన గూడ్సు బండికి ప్రమాదం

పాల్ఘాట్, అక్టోబర్ 13— ఈరోడ్ నుంచి జాలార్పేట వెడుతున్న ఒక గూడ్సు బండికి నిన్న మొరప్పూరు, జాలార్పేట స్టేషన్ మధ్య దానంపట్టి వద్ద ప్రమాదం సంభవించింది.

ఒక వ్యాగన్ పట్టాలను తప్పి బోల్తా పడింది.

పరావరి రైళ్ళ రాకపోకలకు అంతరాయం కలిగింది. ప్రమాద కారణం తెలియలేదు. నేటి ఉదయం తిరిగి రైళ్ళు యథాప్రకారం నడుస్తున్నాయి.

'ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమానికి అపచారం'

"సాంస్కృతిక విప్లవం" పేరుతో పీకింగ్ చర్యలపై హంగరీ వైస్‌ప్రెసిడెంట్ విమర్శ

మాస్కో, అక్టోబరు 13—

"సోషలిస్టు సాంస్కృతిక విప్లవం" మునుగు క్రింద పీకింగ్ నాయకులు చైనాకు, ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమానికి మహాపచారం చేస్తున్నారని హంగరీ కమ్యూనిస్టు పార్టీ అగ్రనాయకులలో ఒకరైన వైస్-ప్రెసిడెంట్ పాస్‌టర్ గాస్పర్ విమర్శించారు.

హంగరియన్-సోవియెట్ మైత్రిదిన్నంగా ఏర్పాటు చేయబడిన ఒకబహిరంగ సభలో ప్రసంగిస్తూ చైనాలో ఈనాడు జరుగుతున్న చర్యలలో సంస్కృతికి గాని, విప్లవానికి గాని సోవలిజానికి గాని ఎట్టి సంబంధం లేదని ఆయన అన్నారు.

మాస్కోలో చైనాను గురించి బహిరంగంగా ఇంతకు ముందెవరు ఇంత నిశితంగా విమర్శించలేదు.

సోవలిజాన్ని అవహేళనచేసి ప్రజలను పెడత్రోవ పట్టించిన వారు ఎవరూ విజయం పొందలేదని ఆయన అన్నారు.

మహత్తర లక్ష్యాన్ని నీచమైన పద్ధతుల ద్వారా చేరుకొనడం అసాధ్యమని ఆయన అన్నారు.

సోవియెట్ యూనియన్‌పై అపవాదులు చేస్తున్నవారిని హంగరి ఎట్టి పరిస్థితులలోను బలపరచబోదని గాస్పర్ స్పష్టం చేశారు.

మాస్కో సందర్శనకు బ్రౌన్ అంగీకారం

వియత్నాం సమస్యపై గ్రోమికోతో చర్చలు

న్యూయార్క్, అక్టోబర్ 13—ప్రపంచ సమస్యలపై సోవియెట్ నాయకులతో సమగ్రమైన చర్చలకు మాస్కో సందర్శించవలసిందిగా సోవియెట్ విదేశాంగ మంత్రి అంద్రీ గ్రోమికో నందన ఆహ్వానానికి బ్రిటిష్ విదేశాంగమంత్రి జార్జ్ బ్రౌన్ అంగీకరించారు.

గ్రోమికోతో 50 నిమిషాల చర్చల తర్వాత బ్రౌన్ పత్రికలవారితో మాట్లాడుతూ తాము వియత్నాం సమస్యను గురించి, అత్యంత వ్యాప్తి విరోధంలేని పత్యేక సమస్యలను గురించి మరింత సంభాషణలు జరిపామని తెలియజేశారు.

విద్యా కార్యక్రమాల పరిశీలన

ప్లానింగ్ కమిషన్‌కు విద్యామంత్రిత్వ శాఖ ఆదేశం

న్యూఢిల్లీ, అక్టోబర్ 13 — విద్యా సంస్థల నిర్వహణపై కేంద్ర ప్రభుత్వం ఒక నిర్ణయం గైకొనేంతవరకు నాణ్యత ప్రణాళిక మసాయిదాలో చేర్చినవాటితోపాటు విద్యాసంబంధించిన కార్యక్రమాలను పరిశీలించవలసిందిగా ప్లానింగ్ కమిషన్‌కు విద్యామంత్రిత్వ శాఖ లేఖ వ్రాసినట్లు తెలుస్తున్నది.

నాణ్యత ప్రణాళికలో చేర్చే నిమిత్తం విద్య విషయాలపై నిర్మాణాత్మకమైన సూచనలు చేయడానికి వివిధ పథకాలను ఏర్పాటు చేయాలని ప్లానింగ్ కమిషన్ నిర్ణయించడంవల్ల ఈ లేఖ వ్రాయబడినట్లు తెలుస్తున్నది.

విద్యాసంస్థల నిర్వహణ ఇంకా కేంద్ర ప్రభుత్వం పరిశీలనలోనే వున్నదని అంతవల్ల పెద్ద మార్పులపై నిర్ణయంతీసుకొనే ముందు రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్ర విద్యా సలహా బోర్డు యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ లను విడిగా సంప్రతించాలని ప్లానింగ్ కమిషన్‌కు విద్యామంత్రిత్వ శాఖ సూచించినట్లు తెలుస్తున్నది.

అయితే విద్యాసంస్థల నిర్వహణపై తుది నిర్ణయం గైకొనేముందు ప్లానింగ్‌కమిషన్‌తో కూడా సంప్రతించడం జరుగుతుందని విద్యామంత్రిత్వశాఖ హామీనిచ్చినట్లు తెలుస్తున్నది.

నెల్లూరు మునిసిపాలిటీ చైర్మన్ శ్రీ సం. పార్థసారథి ముదలియార్ అక్టోబర్ 12వ తేదీన మాట్లాడుతూ, తమ పురపాలక సంఘం శతవార్షికోత్సవం సందర్భంలో ఉచితంగా విశేష ప్రదర్శనం మంజూరు చేయడానికి సంతోషించినట్లు తెలియజేశారు.

ది పాలకొల్లు కో ఆపరేటివ్ అగ్రికల్చర్ అండ్ ఇండస్ట్రియల్ సొసైటీ లిమిటెడ్,

పాలకొల్లు — పశ్చిమ గోదావరిజిల్లా

ఈ క్రింద పేర్కొనబడిన పనులు చేయుటకుగాను 20.10.1966 వ తేదీ సాయంకాలం 4 గంటలవరకు సీల్డు టెండర్లు తీసికొనబడును.

వరుస సంఖ్య	పనుల వివరము	సిక్యూరిటీ విలువ	కట్టవలసిన టెండరు డిపాజిట్టు
		రు.	రు.
1.	లాలీలనుండి, ట్రాక్టర్లమంది చెరకును కేన్ కేరియర్‌లో చేయుట	24,000/-	500/-
2.	మన్నవుపాయిని, బొగ్గును ఫ్యాక్టరీలో నున్నవు బట్టీలో చేసి, మన్నమును తయారుచేసి, తయారైన మన్నమును తూచి ఫ్యాక్టరీలోని నున్నవు ప్లాట్ ఫారము మీదకు చేరించుట	8 000/-	75/-
3	(ఎ) ప్రెస్ మట్టిని తరిమివేసి పిండిని పద్దమంది ఫ్యాక్టరీ అవరణ దాటి తీసుకొని వెళ్ళుటకు	9.000/-	225/-
	లేదా		
	(బి) పిల్లిడువద్దనుండి తొలగించి ఫ్యాక్టరీ వారు నిర్దేశించిన స్థలములో లాటు కట్టుట	9.000/-	225/-
4.	ఫ్యాక్టరీ గోదాముల వద్దనుండి సంబంధార బస్తాలను పాలకొల్లు రైల్వే స్టేషనుకు రవాణా చేయుట (సుమారు 1½ మైళ్ళు)	30 000/-	750/-
5.	సంబంధార బస్తాలలో పట్టి, తూచి, కట్టి గోదాములో లాటు కట్టుట గోదాములనుండి లారీలలో ఎగుమతి చేయుట, లారీలనుండి వేగన్లలో ఎగుమతి చేయుట	40,000/-	1,000/-
6.	చెరకు పిప్పిని పిన్ వారీగా, నిర్ణీత స్థలములకు తొలగించుట	22,500/-	560/-

టెండర్లు మొత్తము పనులకుగాని, విడివిడిగా గాని, సంపవచ్చును. టెండరు షెడ్యూల్సు, ఇతర వివరములు ప్రతివకికి రూ. 2/- మొత్తము పనులకు రూ. 5/- చెల్లించి పై ఆఫీసులోనే పని వేళలలో పొందవచ్చును.

(సం) పర్‌కాట్ కరస్,
మేనేజింగ్ డైరెక్టరు.

పాలకొల్లు.

ప్రతిపక్షాల విచ్ఛిన్నకర కార్యకలాపాలు

దేశ సమైక్యతకు హానికరమని రక్షణమంత్రి శ్రీ వై. బి. చావన్ హెచ్చరిక

వారణాసి, అక్టోబర్ 13—

ఆందోళన సందర్భంలో "ఐండ్లను" నిర్వహించడంద్వారా ప్రతిపక్షాలు దేశ సమైక్యతను విచ్ఛిన్నపరచే కార్యకలాపాలకు దిగజారడంపట్ల రక్షణమంత్రి శ్రీ వై. బి. చావన్ నిన్న విచారం వ్యక్తపరచారు.

శ్రీ చావన్ ఇక్కడొక పెద్ద బహిరంగ సభలో మాట్లాడుతూ కడచిన రెండు దశాబ్దాలలో దేశం ఎంతో పురోభివృద్ధిని సాధించినదని అన్నారు. జిల్లా కాంగ్రెసు కమిటి అధ్వర్యాన ఈ బహిరంగ సభను ఏర్పాటు చేశారు.

దేశంలో ఇంకా చేయవలసినది ఎంతో వున్నదని, అందుకు దేశ సమైక్యతను పరిరక్షించాలని ఆయన ఉద్బోధించారు.

దేశ భద్రతకు ముప్పువాటిల్లినంతకాలం మాత్రం దేశ సమైక్యత వున్నదని ఆయన అన్నారు.

సాయుధదళాలు దేశరక్షణకు సర్వసన్నద్ధ స్థితిలో వున్నాయా అని తమను తరచు ప్రశ్నిస్తుంటారని, ప్రజలు కూడా అందుకు సర్వసన్నద్ధస్థితిలో వున్నారాఅని తాను ప్రశ్నించాలని వున్నదని శ్రీ చావన్ అన్నారు.

శత్రువు పైనికదళాల శక్తి స్తోమతలను మాత్రమే పరిగణనకి తీసుకోవడం జరగదని, ప్రజల మనోనిబ్బరం, దీక్ష, దేశరక్షణపట్ల శ్రద్ధాసక్తులు ముప్పుగు అంశాలను కూడా దృష్టిలో వుంచుకొంటారని ఆయన వివరించారు.

ప్రజల నైతిక స్థాయి శత్రువును దురాక్రమణ బారి నుంచి మళ్ళించగల శక్తి స్తోమత కలిగి వుంటుందని ఆయన అన్నారు.

పాకిస్తాన్ వల్ల ఇండియాకు దురాక్రమణ వుద్దేశాలు లేవని, ప్రేమ, వాత్సల్యం, మాత్రమే వున్నాయని ఆయన పాక్ ప్రజలకు హామీ ఇచ్చారు.

పాకిస్తాన్ అభివృద్ధిని, ఇండియా ఆకాంక్షిస్తున్నదని, ప్రజల మధ్య కాంక్షలతో జీవించాలని కోరుతున్నదని శ్రీ చావన్ అన్నారు.

చైనా విషయం ఆయన ప్రస్తావించి, స్నేహ వహకారాలు పెంపొందించుకొనాలని చెబుతూనే దురాక్రమణ సన్నాహాలను కొనసాగిస్తున్నదని ఆయన అన్నారు.

చైనాతో పాకిస్తాన్ చెలిమిని గురించి ఆయన ప్రస్తావించి, ఇండియాపట్ల విద్వేషభావం ఆ రెండు దేశాల మధ్య స్నేహంగా పరిణమించినదని అన్నారు.

విద్వేషం ప్రాతిపదికపైఏర్పడిన స్నేహం ఎక్కువ కాలం వుండదని శ్రీ చావన్ అన్నారు.

చైనా-ఇండోనేషియా స్నేహానికి పట్టిన గతి చైనా-పాకిస్తాన్ చెలిమికి కూడ పట్టిపట్టయితే ఆశ్చర్యపడబోనని ఆయన అన్నారు.

రిటైర్ కాని రాజకీయవేత్తలు

న్యూఢిల్లీ, అక్టోబర్ 13—రాజకీయ వేత్తలు "పదవి విరమణ పదోపరిమితి" లేనందున రాజకీయ రంగం నుంచి పైదొలగడం లేదని, అంతువలన ఢిల్లీలో గృహవసతి సమస్య మరింత క్లిష్టం కావడం జరుగుతున్నదని కేంద్ర గృహనిర్మాణ శాఖమంత్రి శ్రీ మెహర్ చంద్ అన్నారు నేడు పార్లమెంటులో ఆయన అన్నారు.

ప్రభుత్వ ఉద్యోగులు 58వ సంవత్సరాల వయస్సున్నప్పుడే పదవినుంచి తప్పుకుంటారని, రాజకీయవేత్తలుమాత్రం అవిరంగా చేయరని, వగరాలలోనే వుండాలని కోరుకుంటారని అన్నారు.

తనకు 69 సంవత్సరాలు అయినప్పటికి పార్లమెంటు టిక్కెట్టుకు తాను దరఖాస్తు పెడుతున్నానని ఆయన అన్నారు.

అహమ్మదాబాద్ లో అపూర్వ రీతి కట్టడం

తాజ్‌మహల్ నమూనాపై నిర్మాణం

అహమ్మదాబాద్, అక్టోబర్ 13 — 22 లక్షల రూపాయల వ్యయంతో తాజ్ మహల్‌ను పోలిన అపురూప పాలరాతి కట్టడాన్ని స్థానిక డాక్టర్ సైద్నా తహిర్ సైఫుద్దీన్ సాహెబ్ పేరిట నిన్న ఆకితంచేశారు.

బోహరా తెగ అధినేత డాక్టర్ సైద్నా మహ్మద్ బుర్హనుద్దీన్ సాహెబ్ నిన్న సాయంత్రం లాంచనంగా తన తండ్రి పేరిట అట్టడాన్ని అంకితం చేశారు.

ఈ సందర్భంలో ఆయన మాట్లాడుతూ "తుట్టి మజీర్"ను తన తండ్రి స్మారక చిహ్నంగా నిర్మించినట్లు తెలిపారు.

తదనిక 800 సంవత్సరాలలోను, తన తెగవారు ఇంత పెద్ద కట్టడాన్ని నిర్మించలేదని ఆయన అన్నారు.

భారత దేశంలు కూడా కడచిన వంద సంవత్సరాలలో ఇంత పెద్ద కట్టడం నిర్మించడం జరగ లేదని ఆయన అన్నారు.

సాంద్ర వ్యవసాయ కార్యక్రమాల అమలు

దక్షిణాదిలో తగిన ప్రాంతాలను ఎన్నికచేయాలని సిఫారసు

మద్రాసు, అక్టోబర్ 13—ఆంధ్రప్రదేశ్, మద్రాసు, మైసూరు, కేరళ రాష్ట్రాలలోను, కేంద్రపాలిత ప్రాంతమైన పాండిచేరిలోను వచ్చే రాబోయే సీజనులో సాంద్ర వ్యవసాయ పథకాన్ని అమలుజరపడానికి ఇరిగేషన్ సౌకర్యాలు, వర్షపాతం బాగా వున్న ప్రాంతాలను ఎన్నిక చేయాలని విన్నఇక్కడ జరిగిన వ్యవసాయాధికారుల ప్రాంతీయ మహాసభ సిఫారసు చేసింది.

సాగుబడికి అన్ని వసతులు వున్నంగా వున్న ప్రాంతాలను ఎన్నికచేసే పద్ధతి భవిష్యత్తులో కూడా అనుసరించాలని సభ సిఫారసు చేసింది.

ఎక్కువ ప్రాంతాలలో అధిక పంటసాయాన్నిచ్చే వంగడాల సాగుబడి కార్యక్రమం ప్రవేశపెట్టే దృష్ట్యా నీళ్ళందికి, రైతులకు శిక్షణ నివ్వవలసిన అవసరతను గురించి సభలో గట్టిగా నొక్కివెప్పారు.

అలహాబాద్ విద్యార్థుల ఆందోళన వాయిదా

అలహాబాద్, అక్టోబర్ 13 — అలహాబాద్ విశ్వవిద్యాలయం,ఇతర విద్యా సంస్థలు తిరిగి తెరచేంత వరకు విద్యార్థుల ఆందోళనను వాయిదా వేశారు.

ఉత్తరప్రదేశ్ విద్యార్థినాయకుల సమావేశం ఈ నెల 26, 27 తేదీలలో జరగనుంది. అప్పుడు ఒక నిర్ణయం గైకొంటామని అలహాబాద్ విశ్వవిద్యాలయం యూనియన్ అధ్యక్షుడు శ్రీ సతీష్ కుమార్ అగర్వాల్ నిన్న తెలిపారు.

ఈ సంవత్సరం ఉత్తర ప్రదేశ్‌లో సగం భాగం తుర్పుకిటికి లోనైనట్లు ముఖ్యమంత్రిణి శ్రీమతి సుచేత కృపలానీ అక్టోబర్ 11 వ తేదీన ప్రకటించినట్లు న్యూఢిల్లీ వార్త.

సురినామ్ ప్రభుత్వం వ్యవసాయ శాఖమంత్రి శ్రీ హరీ ఎస్. రాధాకిషన్ ఢిల్లీలో ప్రధాని ఇందిరా గాంధిని కలుసుకున్నప్పటి చిత్రం

ఆహార ధాన్యాల విధానాల నిర్ణాయక సంఘం నివేదిక

చర్చకు ముఖ్యమంత్రుల సమావేశం ఏర్పాటు చేయనున్నట్టు వెల్లడి

బొంబాయి, అక్టోబర్ 12— శ్రీ టి. వెంకటప్పయ్య నాయకత్వాన ఆహారధాన్యాల విధానంపై ఏర్పాటైన కమిటీ సమర్పించిన నివేదికను చర్చించే నిమిత్తం అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశాన్ని ఈ నెలాఖరులోగాని, వచ్చేనెల ఆరంభంలోగాని ఢిల్లీలో ఏర్పాటు చేయబడుతుందని కేంద్ర ఆహార మంత్రి శ్రీ సి.సుబ్రహ్మణ్యం నేడిక్కడ వెల్లడించారు.

కమిటీ నివేదిక నిమయమై మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వి. పి. నాయక్‌తో తాను చర్చించినట్లు శ్రీ సుబ్రహ్మణ్యం తెలియజేశారు. కమిటీ చేసిన సిఫారసులతో శ్రీ నాయక్ ఏకీభవిస్తున్నట్లు ఆయన చెప్పారు.

రాష్ట్ర ముఖ్యమంత్రులతో వ్యక్తిగతంగా 19 వ తేదీన చర్చలు జరపనున్నట్టు శ్రీ సుబ్రహ్మణ్యం ప్రకటించారు.

పశ్చిమ బెంగాల్, ఒరిస్సా, ఉత్తర ప్రదేశ్, పంజాబ్, దక్షిణాది రాష్ట్రాల ముఖ్యమంత్రులతో కమిటీ సిఫారసుల విషయమై ఈవరకే చర్చలు జరిపినట్లు శ్రీ సుబ్రహ్మణ్యం చెప్పారు.

ఢిల్లీలో విద్యార్థుల ప్రదర్శనకు సన్నాహాలు

న్యూఢిల్లీ, అక్టోబర్ 12—దేశంలో ఇటీవల విద్యార్థుల అల్లర్లకు దారితీసిన విద్యార్థుల ఇబ్బందులను పరిష్కరించాలని కోరుతూ దేశం నలుమూలల నుంచి విద్యార్థులు నవంబర్ 18 వ తేదీన ఢిల్లీలో ప్రదర్శన జరపడానికి నిర్ణయించబడింది.

సమాజవాది యువజన సభ(ఎస్.ఎస్.పి). విద్యార్థుల ఫెడరేషన్ ఉత్తరప్రదేశ్ విద్యార్థుల కార్యాచరణ సంఘాలు విద్యార్థుల సమస్యలపై అవగాహనవున్న వర్గాల వారి సమావేశాన్ని 29, 30 తేదీలలో ఏర్పాటుచేస్తున్నాయి,

ఈ విషయాన్ని సంయుక్త సోషలిస్టు పార్టీ పార్లమెంటరీ బోర్డు చైర్మన్ శ్రీ మధు లిమాయే నేడు పత్రికాగోష్ఠిలో వెల్లడించారు. విద్యార్థుల ప్రదర్శన జరిపే రోజున జాతీయ కన్వెన్షన్‌ను పార్లమెంటులో సమర్పించనున్నట్టు శ్రీ మధులిమాయే ప్రకటించారు.

విద్యార్థుల తమ కోర్కెల విషయమై ఒక జాతీయ అభిప్రాయ ప్రదర్శన జరిపే సమర్పిస్తారు.

సుమారు లక్షమంది విద్యార్థులు ఈ ప్రదర్శనలో పాల్గొనగలరని శ్రీ లిమాయే చెప్పారు

ఎల్.ఐ.సి. ఏజెంట్ల నిరాహారదీక్ష: నేడే

విజయవాడ, అక్టోబర్ 13— జీవిత బీమా సంస్థ ఏజెంట్లు అక్టోబర్ 14 వ తేదీ ఉదయం 8 గంటల నుంచి రాత్రి 7 గంటల వరకు మచిలీపట్నంలోని డివిజనల్ ఆఫీసు ఎదుట నిరాహారదీక్ష వహించనున్నారు. లైఫ్ ఇన్సూరెన్సు ఏజెంట్సు ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆదేశానుసారం ఈ నిరాహార దీక్ష జరుగుతున్నది.

ఏజెంట్లకు కమిషన్ చెల్లింపు, బీమాదారులకు సేవలందించి, కొత్త పాలసీలు ఇవ్వడంలోను, రద్దు అయిన పట్టాలు అమలులోకి తేవడంలోను కార్పొరేషన్ అధికారులు చేస్తున్న అలక్ష్యానికి నిరసనగా నిరసన తూ దీక్ష వహించనున్నారు.

ఈ నిరాహారదీక్షను జయప్రదం చేయాలని జీవితబీమా ఏజెంట్ల సంఘం (విజయవాడ) వారు ఏజెంట్లకు విజ్ఞప్తి చేస్తున్నారు.

తైచుంగ్‌నేటివ్ వల్ల హెచ్చుగా దిగుబడి

విజయవాడ సమావేశంలో రైతుల వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) విజయవాడ, అక్టోబర్ 12—

సక్రమంగా సలహాలను పాటిస్తే తైచుంగ్ నేటివ్-1 వరి వంగడం ఊడ్చరంవల్ల మొదటి పంటకు ఎకరానికి 80 బస్తాలు, రెండవ పంటకు 40 బస్తాలు ధాన్యం పండగలదని రైతులు నేటి సాయంత్రం ఇక్కడ జరిగిన సమావేశంలో ప్రకటించారు.

వివిధ రాష్ట్రాలలో తైచుంగ్ నేటివ్-1 పైరును తిలకించేందుకు దేశంలోని వార్తా పత్రికలకు చెందిన 29 మంది పత్రికావిలేఖరులు నేటి ఉదయం హైదరాబాద్ నుంచి ఇక్కడకు వచ్చారు.

వారి రాకను పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ టన్నెట్ క్లబ్ సమావేశం నేటి సాయంత్రం రైస్‌మిల్స్ హాలులో క్లబ్ అధ్యక్షులు శ్రీ వడ్డి శోభనాద్రి అధ్యక్షతను జరిగింది.

కార్యదర్శి శ్రీ అన్నె రామమన్నార్ పత్రికా ప్రతినిధులకు స్వాగతం చెబుతూ క్లబ్ సభ్యత్వం 25 సభ్యుల నుంచి వెయ్యి మందికి పెరిగిందన్నారు.

తైచుంగ్‌నేటివ్ -1 వరి వంగడం విషయంలో అభిప్రాయభేదాలు తలపడి రైతులు వ్యతిరేక ప్రచారానికి భీతి చెందరాదన్నారు కొలది కాలంలో రైతే దుష్ప్రచారానికి తగు సమాధాన మివ్వగలరని ఆయన అన్నారు.

శ్రీ జె. సాంబశివరావు ప్రసంగిస్తూ తైచుంగ్ నేటివ్ వరి సాగుకు ముందు నీటి వసతి వుంటే సమతాలలో నైట్రోజన్ ఎరువును వేస్తే రెట్టింపు పండగలదని అన్నారు.

కరీఫ్ సీజన్‌లో కొంతవరకు పంట తగ్గితేతగ్గవచ్చునని, రాబీ సీజన్‌లో తైచుంగ్ సత్ఫలితాలు నీయగలదని ఆయన పేర్కొన్నారు.

ఎకరానికి 150 రూపాయలు వ్యవసాయం ఖర్చులు కాగలవని అన్నారు. డాక్టరు దలం చేస్తున్న కృషిని ఆయన అభినందించారు.

శ్రీ నెక్కంటి సుబ్బారావు ప్రసంగిస్తూ, రాబీసీజన్‌లో ఆరంబంలో 480 ఎకరాలలో తైచుంగ్ వేయడం జరిగిందని. ఎకరానికి 40 బస్తాలు దొరుకు పండిందని అన్నారు.

రాబీసీజన్‌లో 80 ఎన్. పత్రజని వేసిన వ్యాక్టీరియా బ్లయిట్ రాలేదన్నారు.

పత్రగ్రావం విషయం ప్రస్తావించి, ఈ గడ్డిని దూరంగా మేతగా వినియోగిస్తున్నామని. దానిని వాడడంవల్ల చెడు ఫలితాలు సంభవించ లేదన్నారు.

ఎకరానికి వెయ్యి రూపాయలు ఆదాయం వచ్చిందని, అందులో మూడువందల రూపాయలు ఖర్చులయ్యాయని ఆయన పేర్కొన్నారు.

ఈ రాబీ సీజన్‌లో ఆరంబంలో 2000 ఎకరాలలో తైచుంగ్ నేటివ్ సాగు చేయడం జరుగుతుందని అన్నారు.

శ్రీ గొల్లపూడి సూర్యప్రకాశరావు మాట్లాడుతూ తైచుంగ్ నేటివ్ వరివంగడం విషయంలో ఆంధ్రులందరూ ఏకీభావంతోలేరని అన్నారు. తైచుంగ్‌నేటివ్ వంగడం విషయంలో తమ వ్యతిరేకతను వ్యక్తంచేశారు.

స్టేట్స్‌మన్ పత్రికా విలేకరి సమాధానిస్తూ పలకరి వివిధాభిప్రాయాలు విన్నామని, ఇరుపక్షాల అభిప్రాయాలు తాము ప్రభుత్వానికి తెలియపర్చగలమని అన్నారు.

కేంద్ర ప్రభుత్వానికి చెందిన పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ ప్రసంగిస్తూ అధిక పంటను పండించడం క్లబ్ ప్రధానోద్దేశమని, వరి వంగడాల విషయాల నుంచి చెడ్డలను వరికి లిందడానికి కాస్త్రజ్ఞులు కలరని వారి అభిప్రాయాలు పాటించడం మంచిదని అన్నారు.

పత్రికా ప్రతినిధులు నేటి మధ్యాహ్నం నూజివీడులో పైచెంకటేశ్వరరావుకు చెందిన తైచుంగ్ నేటివ్ చేనును సందర్శించి రైతు వద్ద వివరాలు సేకరించారు.

ఎకరా ఇరవైఐదు సెంట్లలో తైచుంగ్ నేటివ్‌ను ఊడ్చామని ఎకరానికి, 80 బస్తాలు పండగలదని తాము భావిస్తున్నామని, వరి అతను కోసి పశువులకు గ్రాసంగా వాడామని ఎట్టి చెడు ఫలితాలు కలుగలేదని రైతు శ్రీ వెంకటేశ్వరరావు ప్రతినిధులకు చెప్పారు.

తదుపరి నూజివీడులో శ్రీ దువ్వా సత్యనారాయణ తైచుంగ్ వరిచేనును సందర్శించారు.

20 ఎకరాలలో తైచుంగ్ ఊడ్చామని, ఎకరానికి 20 బస్తాలు దొరుకుతాయని పండగలదని శ్రీ సత్యనారాయణ అన్నారు.

గతంలో అక్కడక్కడ ఈ చేలో ఊడ్చేరాలని, ఎకరానికి 10 బస్తాలు దొరుకుతాయని పండేదని అన్నారు. ఈ సంవత్సరం తైచుంగ్ నేటివ్ వ్యవసాయానికి ఎకరానికి 110 రూపాయలు వ్యయపరచడం జరిగిందని, ఎకరానికి పది బస్తాలు దొరుకుతాయని ఎక్కువ పంటనస్తున్నందుకు టన్నెట్ క్లబ్‌వారిని అభినందించారు.

గన్నవరంలో పండాయతి సమితి అధ్యక్షులు శ్రీ పి. ఎల్. రాయుడు పత్రికా ప్రతినిధులకు స్వాగతం చెప్పారు. బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ పి. శేషాచలపతిరావు, సాంఘిక విద్యావేత్త శ్రీ మురాల రామయ్య ప్రతినిధులకు పండాయతీ సమితి నిర్వహిస్తున్న వివిధ కార్యక్రమాలను వివరించారు.

కంబోడియా స్వాతంత్ర్య పరిరక్షణ కృషి పట్ల ఇండియా సానుభూతి

—ఉపరాష్ట్రపతి జాకిర్ హుస్సేన్ వెల్లడి

నాంపెన్, అక్టోబర్ 12—

తన స్వాతంత్ర్యాన్ని, ప్రాదేశిక సమైక్యతను సంరక్షించుకొనడానికి కంబోడియా దృఢసంకల్పాన్ని ఇండియా బలపరుస్తున్నదని వైస్-ప్రెసిడెంట్ జాకిర్ హుస్సేన్ నిన్న ఇక్కడ తన గౌరవార్థం కంబోడియా అధినేత నరోదం సిహనౌక్ చేసిన విందులో ప్రసంగిస్తూ అన్నారు.

కొద్దిరోజులుగా అనారోగ్యతలో చికిత్స పొందుతున్న ప్రిన్స్ సిహనౌక్ ఈ విందులో పాల్గొనడానికి అనుమతిమంచి వచ్చారు. రేపు ఆయన డాక్టర్ హుస్సేన్‌తో చర్చలు జరుపుతారు.

అసియాలోని వివిధ దేశాలమధ్య వరతకు తాము చేస్తున్న కృషిని కొనసాగించగలమని ప్రిన్స్ సిహనౌక్ డాక్టర్ హుస్సేన్‌కు హామీ ఇచ్చారు. భారతీయులకు తాము మనః పూర్వకమైన మిత్రులమంగా వుండగలమని ఆయన పేర్కొన్నారు.

ప్రస్తుతం అసియాలో జరుగుతున్న సంఘటనల దృష్ట్యా. ముఖ్యంగా కంబోడియా సరిహద్దులోని పరిణామాల దృష్ట్యా డాక్టర్ జాకిర్‌హుస్సేన్ కాకతు అత్యధిక ప్రాధాన్యం కలదని తాము భావిస్తున్నట్టు ఆయన పేర్కొన్నారు.

ప్రపంచ శాంతికి ప్రధాని నెహ్రూ చేసిన కృషిని, వ్యతిరేక పరిస్థితులలో రాష్ట్రపతి రాధాకృష్ణన్. ప్రధాని ఇందిరా గాంధి చేస్తున్న కృషిని ఆయన ప్రశంసించారు.

కట్టలాటతో పతమతమౌతున్నప్రాంతంలో కంబోడియా శాంతిలియంగా వున్నదని డాక్టర్ హుస్సేన్ కొనియాడుతూ, ప్రాచీన సంస్కృతీ సంప్రదాయాలకు భంగంలేకుండా కంబోడియాను అభివృద్ధి చేయడంలో సిహనౌక్ కృషి వర్ణించిందని ఆయన ప్రశంసించారు.

నవంబరులో చెకోస్లొవాకియా అధ్యక్షుని ఇండియా పర్యటన

న్యూఢిల్లీ అక్టోబర్ 13 — నవంబరు 18 వ తేదీనుంచి చెకోస్లొవాకియా అధ్యక్షుడు అధికార హోదాలో ఇండియాలో పర్యటించగలరని తెలుస్తున్నది.

దౌర్జన్యంగా ఐ.ఎన్.టి.యు.సి. ఆఫీసు ఆక్రమణ

ప్రత్యర్థివర్గం నాయకులపై శ్రీ జి. సంజీవరెడ్డి ఆరోపణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 12— నారాయణగూడాలోని ఐ. ఎన్. టి. యు. సి. కార్యాలయాన్ని ప్రత్యర్థి ఐ. ఎన్. టి. యు. సి. నాయకులు దౌర్జన్యంగా నిన్న సాయంత్రం ఆక్రమించుకున్నట్టు రాష్ట్ర ఐ. ఎన్. టి. యు. సి. అధ్యక్షుడు శ్రీ జి. సంజీవరెడ్డి నేడు ఆరోపించారు.

శ్రీయుతులు టి. అంజయ్య, జి. వెంకటస్వామి, వేతుల జగన్నాథరావు, వి. వి. సుబ్బారావు మున్నగు ప్రత్యర్థి వర్గం ఐ.ఎన్. టి. యు. సి. నాయకుల నాయకత్వాన రెండు వందలమంది వ్యక్తులు నిన్న ఐ. ఎన్. టి. యు. సి. ఆఫీసుపై దాడిచేశారని శ్రీ సంజీవరెడ్డి నేడు పత్రికలకు విడుదలచేసిన ఒకప్రకటనలో ఆరోపించారు. వారంతా లాఠీలతో వచ్చి, పోలీసు డిప్యూటి కమిషనర్ శ్రీ హనుమంతనాయుడు సమక్షంలో ఆఫీసు పై పెద్ద ఎత్తున రాళ్ళు రువ్వారని, పోలీసుల తదితర అధికారులు ఈ సమయంలో ఎట్టి చర్యలు కల్పించకోవలేదని అన్నారు. పైగా పోలీసు అధికారులు, వారికి రక్షణ కల్పించారని కూడా శ్రీ సంజీవరెడ్డి ఆరోపించారు.

వారు ఆఫీసుపై దాడిచేసి ఆఫీసు తలుపులను విరగగొట్టారని, సామగ్రిని, రికార్డులను ధ్వంసం చేశారని, దౌర్జన్యంగా ఆ ఆఫీసును ఆక్రమించుకున్నారని అన్నారు. ఆఫీసులో వున్న కొందరు ఐ. ఎన్. టి. యు. సి. వర్కర్లపై ప్రత్యర్థివర్గం వారు దౌర్జన్యం జరిపారని టెలిఫోన్ తీగలను కోసివేశారని ఆయన ఆరోపించారు.

ముఖ్యమంత్రి కార్యక్రమంత్రుల ఆశీర్వాదాలు తమకున్నట్టు ప్రత్యర్థి వర్గం వారు ఈ దాడిలో బహిరంగంగా ప్రకటించారని కూడా శ్రీ సంజీవరెడ్డి పేర్కొన్నారు.

మంత్రివర్గం పక్షంవారి గూండా తనాన్ని ఐ. ఎన్. టి. యు. సి. కార్యదర్శి శ్రీ ఎస్. ఎమ్. రామస్వామి తీవ్రంగా ఖండిస్తూ పోలీసుల పై జరిపిన దాడి ఆగ్రహాన్ని వెలిబుచ్చారు. మంత్రివర్గ పక్షంవారి దౌర్జన్య వర్తనలను ఖండించ వలసిందిగా అఖిలభారత సంస్థలకు ఆయన విజ్ఞప్తి చేశారు.

సమావేశం జరపరాదని సిటీ కోర్టు స్టే ఆర్డరు జారీ చేసినప్పటికి, ముఖ్యమంత్రి వర్గం మద్దతుతో ఐ. ఎన్. టి. యు. సి. లోని ఒక వర్గం వారు కిందటి వెంటనే సమావేశం జరిపి శ్రీ జి. సంజీవరెడ్డి పైనను ఆయన వర్కింగ్ కమిటీ పైనను అవిశ్వాస తీర్మానాన్ని ఆమోదించిన విషయం పాఠకులకు విదితమే.

చతుర్థ ప్రణాళికలో సాంకేతిక విద్యాభివృద్ధి

రాష్ట్రంలో మూడు ఇంజనీరింగ్ కాలేజీలు, ఆరు పాలిటెక్నిక్‌లు స్థాపనకు సంకల్పం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, అక్టోబర్ 13—

నాల్గవ ప్రణాళికా కాలంలో సాంకేతిక విద్యాభివృద్ధికి రు. 8.93 కోట్లను కేటాయించడం జరిగింది.

మూడు ఇంజనీరింగ్ కాలేజీలు, బాలురకు నాలుగు పాలిటెక్నిక్‌లు, బాలికలకు రెండు పాలిటెక్నిక్‌లు రాష్ట్రంలో నాల్గవ ప్రణాళికాకాలంలో నెలకొల్పబడగలవని తెలుస్తున్నది.

నాల్గవ ప్రణాళికా కాలంలో రాష్ట్రంలో ఫర్మ్ టెక్నాలజీ ఇన్‌స్టిట్యూట్ నొకదానిని ప్రారంభించాలని రాష్ట్రప్రభుత్వం సంకల్పించింది.

వస్త్రపరిశ్రమ చర్మపరిశ్రమ మున్నగు వాటికి సంబంధించి ఒక సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీని అభివృద్ధి చేయడానికి కూడా సమగ్రమైన కార్యక్రమాన్ని ప్రభుత్వం సిద్ధం చేసినట్లు ప్రభుత్వ అధికార ప్రతినిధి ఒకరు తెలియజేశారు.

రాష్ట్రంలో ప్రస్తుతమున్న ఇన్‌స్టిట్యూట్‌లను సమన్వయ పరచడానికి నాల్గవ ప్రణాళికలు సంబంధించిన సాంకేతిక విద్యాకార్యక్రమాలలో ప్రత్యేక ప్రాముఖ్యత ఇవ్వాలని సూచించబడినట్లు అధికార ప్రతినిధి చెప్పారు. అన్ని స్థాయిలలోను విద్యాలోచన ప్రమాణాలను అభివృద్ధి పరచవలసిన అవసరతను గురించి కూడా అభివృద్ధి పథకాలలో సృష్టం చేయబడింది.

నాల్గవ ప్రణాళికా కాలంలో రు 8.93 కోట్లతో సాంకేతిక విద్యను అభివృద్ధి చేయడానికి ఒక ప్రయోగాత్మకమైన కార్యక్రమాన్ని కూడా సిద్ధం చేయడం జరిగినట్టు ఆయన చెప్పారు.

నాల్గవ ప్రణాళికా కాలంలో మూడు ఇంజనీరింగు కాలేజీలు, నాలుగు పాలిటెక్నిక్‌లు బాలురకు ఇతర డిప్లొమా ఇన్‌స్టిట్యూషనులు, రెండు గర్ల్స్ పాలిటెక్నిక్‌లు, బాలురకు 16 జూనియర్ టెక్నికల్ స్కూల్స్, బాలికలకు నాలుగు జూనియర్ టెక్నికల్ స్కూల్స్‌ను ప్రారంభించడానికి ప్రణాళికా కార్యక్రమాలలో పిర్దేశించడం జరిగింది.

కాజీపేట రైలు ప్రమాదం

(1వ పేజీ తరువాయి)

రెండో బోగీ మొదటి తరగతి ప్రయాణీకులకు చెందింది. మొదటి బోగీ క్రింద పడిన తరువాత ఈ బోగీ పెట్టె ఇంజన్ను గుద్దుకుంది.

పస్తుక్లాను కంపార్టుమెంటు కాజీపేట వరకెవెళ్ళవలసివున్నందున బహుశా దానిలో కలుగురైతుగురు ప్రయాణీకులు కంటే ఎక్కువ మంది వుండకపోవచ్చునని రైల్వే అధికారి ఒకరు అన్నారు.

ఎక్స్‌ప్రెస్ డ్రైవరుకు తీవ్రంగా గాయాలు తగిలాయి. మిగిలిన ఇద్దరు ఫైర్‌మెన్‌లు కొద్ది గాయాలతో తప్పించుకున్నారు.

ఈ కాకిడికి గుర్తు రైలు ఒక ఫర్లాంగు దూరం వెనక్కు నెట్టివేయబడి స్టేషన్ చివర ఆగింది.

మొత్తం దుర్ఘటనలో ఇద్దరు మరణించినట్టు, 68 మంది గాయపడినట్టు నేటి ఉదయం దక్షిణ మధ్య రైల్వే అధికారులు వకటించారు.

ప్రమాదంలో గాయపడిన వ్యక్తులు

పుష్పకవర్‌వద్ద జరిగిన ఎక్స్‌ప్రెస్ రైలు ప్రమాదంలో గాయపడిన వ్యక్తుల వివరాలు ఈ దిగువ నివ్వబడినాయి :

లాలాగూడా రైల్వే ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం చేర్పబడిన వ్యక్తులు : వర్యశ్రీ కొండయ్య, కొటయ్య, పి. లక్ష్మణరావు, ఆర్మస్ట్రాంగ్, పుట్‌సన్, లక్ష్మీధర సింహారావు, వెంకటేశ్వర్లు, సి. గోవింద స్వామి, కుమారి కోటమ్మ, శ్రీమతి లక్ష్మమ్మ, వర్యశ్రీ పి. కృష్ణ, కేశు గోపాల్, జయంతిలాల్, కుమారి నాగలక్ష్మి మహావీర్ ప్రసాద్, ఎస్. మహదేవ్, బలరాం, ఎమ్. పి. హాఫీజ్, బి. క్వార్కు, తుసవాలాల్, ఎస్. భాస్కర్, శ్రీమతి సుందరమ్మ, కుమారి లక్ష్మి, ఆర్. కె. క్యామ్, సంపంగి జోసెఫ్, కామని.

ఉస్మానియా జనరల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నవారు: పి. టి. కన్నన్, శ్రీమతి పి. సి కన్నన్ జయలక్ష్మి, పి. టి. గోపినాథ్, బూర్దు కొండయ్య, శ్రీమతి బూర్దు కొండమ్మ వంటమ్మ, కుమారి కొండయ్య, గణపతి, వయ్యద్ పాషా. కుమారి అంకమ్మ కుమారి కోటమ్మ, కుమారి రత్నం.

సికింద్రాబాదులోని గాంధీ ఆసుపత్రిలో చేర్పబడినవారు :. దాసాన్, హనుమయ్య అనీఖాన్, మహ్బూబ్ అహ్మద్ ఆలీ ఖాన్, డి. శామ్యూల్, ముసస్వామి, మల్లయ్య, సీతారామారావు, మహ్మద్ బురాన్, మహ్మద్ ఆలీ, పి. హెచ్. లక్ష్మణరావు, బి. ఎస్. సేన్‌గుప్త మల్లి ఖార్జునరావు, రమణరావు, డి. పి. ఆర్. సుబ్బారావు లింగయ్య, కరీం మహ్మద్ యూనస్, పి. పెద్దమాదెట్టి, షేక్ అజీజ్, మహమ్మద్‌మహిఉద్దీన్, వానుదేవ రెడ్డి, శ్రీమతి అహ్మద్, అన్నపూర్ణ షేక్‌మీరా శ్రీమతి అయ్యాం హుస్సేన్.

కాజీపేటకు చికిత్స నిమిత్తం పంపబడినవారు : జనిమేయ భాజా హుస్సేన్, లక్ష్మి పరమయ్య, దొరైస్వామి, ఆర్. నరసింహం.

రాష్ట్రపతి సంతాపం

గతరాత్రి సికిందరాబాద్ దగ్గర జరిగిన రైల్వే దుర్ఘటనలో మరణించినవారి బంధువులకు, గాయపడిన వారికి తన సానుభూతి సంతాపాలు తెలియజేయవలసిందిగా రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ నేడు రైల్వేమంత్రికి ఒక సందేశం పంపించారు.

శ్రీ పాటిల్ సంతాపం

హైదరాబాద్ - కాజీపేట ఎక్స్‌ప్రెసుకు తుర్కేయాంజల్ వద్ద జరిగిన ప్రమాదంలో మరణించినవారి బంధువులకు, గాయపడినవారికి తన ప్రగాఢ సంతాపాన్ని అందజేయవలసిందిగా రైల్వేమంత్రి శ్రీ యస్. కె. పాటిల్ దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజరుకు ఒక సందేశం పంపించారు.

కోలవెన్నులో ఎడ్లపందెములు

కోలవెన్ను, అక్టోబర్ 13— కృష్ణాజిల్లా కోలవెన్నులో అక్టోబర్ 30, 31 తేదీలలో ఎడ్ల లాగుడు, స్వారీ పందెములు జరుగుతాయి, ఈ పందెములలో పాల్గొనదలచిన బండ్ల యజమానుల వివరాలకు "శ్రీ యలమంచిలి వెంకటసుబ్బయ్య, కోలవెన్ను పోస్టు, కృష్ణాజిల్లా" ను వ్రాయాలి.

దొంగతనాలు

ఎనిమిది మంది కళాకారులకు అకాడమీ అవార్డులు

సంగీత, నృత్య, నాటక రంగాలలో

న్యూఢిల్లీ, అక్టోబర్ 12— 1966 - 67 సంవత్సరకాలానికి సంగీత, నృత్య, నాటక రంగాలలో అకాడమీ ఫెలోషిప్పుల బహూకరణకు నలుగురు ప్రముఖ కళాకారులు, సంగీతులను, అకాడమీ అవార్డులకు

ఉపాధ్యాయులకు ఓరియంటల్ శిక్షణ

ముక్త్యాలలో విద్యాశాఖ డైరెక్టరుచే ప్రారంభం

("ఆంధ్రజ్యోతి" విలేకరి) జగ్గయ్యపేట, అక్టోబరు 13—

ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ డైరెక్టరు శ్రీ ఎం. వి. రాజగోపాల్ మొన్న ముక్త్యాలలో శ్రీ వి. ఆర్. జి. కె. ఎం. ప్రసాద్ గారి భవన ప్రాంగణంలో ఉపాధ్యాయుల ఓరియంటల్ శిక్షణ కేంద్రానికి ప్రారంభోత్సవంచేశారు.

ముక్త్యాల ఇక్కడకు అరుమైళ్ళ దూరాన వున్నది. ఈ కేంద్రాన్ని నాలుగు రోజులపాటు నిర్వహిస్తారు. సమితి ప్రెసిడెంటు శ్రీ వి. ఆర్. జి. కె. ఎం. ప్రసాద్ డైరెక్టరుకు స్వాగతవచనం సమర్పించారు. విద్యాశాఖ డిప్యూటి డైరెక్టరు శ్రీ షేక్ మౌలా ఓరియంటల్ శిక్షణ పథకం, బోధన పద్ధతులను వివరించారు.

శ్రీ ఎం. వి. రాజగోపాల్ మాట్లాడుతూ, ఇటీవల కంచర్ల మూడుమంచి పేరవ తరగతి పరీక్షలు ఇంగ్లీషు భాషమీద తప్పితే మిగిలిన రాష్ట్రంలో 12 బోట్ల ప్రవేశపెట్టామని, కృష్ణా జిల్లా లో ఐందరులో వున్నదని, ఇక్కడ రెండు వందల మంది శిక్షణపొందుతున్నారని, మరి అయిదే డల్లో ఆంధ్రప్రదేశ్ అంతటికి విస్తరింపచేయగలమని తెలియచేశారు.

ఈ సమితి విద్యావిషయాలలో అధికారి శ్రీ కనవర్తిస్తూ ఎత్తుచ్చ కృషి పర్యవసిస్తుందని పేర్కొంటూ సమితి అధ్యక్షులు శ్రీ వి.ఆర్. జి. కె. ఎం. ప్రసాద్‌కు ఆయన అభినందించారు.

శ్రీ ఎస్. దశరథరామయ్య అభినందనలు తెలిపారు.

శ్రీయుతులు ఆర్. చక్రధరరావు, పట్టుల వెంకయ్య, కె. వరసింహారావు, వి. శ్రీరామమూర్తి, వి. జి. సుబ్బారావు, రాధాకృష్ణమూర్తి తదితర ప్రముఖులు రైతు పెంట వున్నారు.

కేంద్రంలో 90 మంది ఉపాధ్యాయ ఉపాధ్యాయినుల శిక్షణ పొందుతున్నారు శ్రీ రామయ్య సాంఖ్యికరావు, శ్రీ శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు.

ఏలవ, కృష్ణాజిల్లా హెడ్ మాష్టర్ల సంఘంవారు విద్యావిషయాల గురించి చేసిన తీర్మానాలను శ్రీ ఎం. సుబ్బారావు, శ్రీ ఆర్. సారథవరావు, శ్రీ ఎం. వి. రాజగోపాల్‌కు సమర్పించారు.

విజయవాడలో అగ్నిప్రమాదాలపై దర్యాప్తు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

విజయవాడ, అక్టోబర్ 13—పెనమలూరు, కంచికచర్ల గ్రామాలలో గత మే నెలలో జరిగిన అగ్నిప్రమాదాల సంఘటనలపై మొన్న రెండురోజులపాటు 21 మంది సాక్ష్యాలను అగ్నిప్రమాదాల పేత దర్యాప్తు కమిషన్ న్యాయమూర్తి శ్రీ పి. జగన్నాథరావుగారు విచారించారు.

పెనమలూరు

పెనమలూరులో జరిగిన సంఘటనపై బదవతరగతి చదువుతున్న కీలారు అంజలీదేవి సాక్ష్యం చెబుతూ, మధ్యాహ్నం 2 30 గంటలకు కీలారు హరయ్య, వెలివెల భూపయ్య గడ్డివాములు విప్పు అంటించి పారిపోయి వస్తుండగా తాను, కాకుమాని కమలకుమారి చూచామని చెప్పింది. పోలీసులు పరీక్షచేయలేదని కూడా అన్నది.

కాకుమాని కమలకుమారి సాక్ష్యం చెప్పుతూ, తాను, అంజలీదేవి మధ్యాహ్నం 2 గంటలకు వెలివెల భూపయ్య గడ్డివాము వద్ద ప్రదక్షిణంలో ఒక మనుగు మంటలు చూచామని, గడ్డి వాములు విప్పు అంటించి వస్తుండగా మనుగు తీసివేశారని, అందుచే విప్పు అంటించిన మనిషి హరయ్యగా గుర్తించగలిగామని ఆమె చెప్పింది.

పోలీసువారితో ఈ విషయం తాను చెప్పానని, తమవారి తన పద్ద నుంచి వాళ్ళాలాన్ని తీసుకొన్నారని చెప్పింది. (పోలీసులు రికార్డు కోర్టులో దాఖలు చేయలేదు.)

కీలారు సూర్యనారాయణ సాక్ష్యం చెబుతూ, తాను గడ్డి వామికు విప్పు పెట్టడం నిజం కాదన్నాడు. తాను అగ్ని ప్రమాదం జరిగిన అనంతరం ఇంటికి వెళ్ళలేదని, తన తల్లి ఇంటికి వెళ్ళానని సాక్ష్యమిచ్చి ముగించాడు.

కంచికచర్ల

కంచికచర్ల పోలీసు సబ్ ఇన్‌స్పెక్టర్ జి. అప్పారావు సాక్ష్యం ఇస్తూ, పులగూడు అప్పయ్యపల్లనే అక్కడ దహనకాండ జరిగిందనడం నిజంకాదని అన్నాడు.

పందిగామ సర్కిల్ ఇన్‌స్పెక్టరు శ్రీ ఎస్. ఎ. గఫార్ సాక్ష్యమిస్తూ, ప్రతమంగానే కె. సత్యనారాయణ ఇ. బ్లో అగ్నిప్రమాదాలపై విచారిస్తున్నారు అన్నారు. కేసు డిస్టర్డుచేసి, దర్యాప్తు కొనసాగించామని చెప్పాడు. ప్రమాద వలన జరిగిన సంఘటనయేనని ఆయన పేర్కొన్నారు.

శ్రీ మల్లెల శ్రీరామమూర్తి విజయవాడలో జరిగిన అగ్నిప్రమాద సంఘటనలపై సాక్ష్యం చెబుతూ, 1964 లోను 66 లోను మే 10 వ తారీఖునే అగ్నిప్రమాదాలు ప్రారంభమవడం, ప్రత్యేకంగా కృష్ణలంకలోనే ఈ సంఘటనలు జరగడం గమనించవలసిన విషయమని అన్నారు.

పోలీస్ సూపరింటెండెంట్ శ్రీ పొన్నయ్య 12వ తేదీన ప్రమాదాలన్నీ దురాదృష్టవశాత్తు జరిగినవని చెప్పడంవల్ల ప్రజలు మరింత భయభ్రాంతులయ్యారని, తమవారి పెద్దపెట్టున అగ్నిప్రమాదాలు జరగడం సంభవించాయని అయన స్కేరొన్నారు.

పోలీసువారి అశ్రద్ధవల్లనే అగ్నిప్రమాదాలు ఎక్కువగా జరిగాయని, పోలీస్ ఇన్‌స్పెక్టర్ జనరల్ పత్రికా ప్రకటన అనంతరం గుంటూరులో దహనకాండ జరిగిందని అన్నారు.

నివిన వదంతులలో దుండగులు కొందరు ఇళ్ళకు నిప్పంటించారని అన్నారు. ఏ ఒకటి రెండో తప్ప మిగతా జరిగిన సంఘటనలన్నీ చేయాలని చేసినవని అయన అన్నారు.

కమ్యూనిస్టు పార్టీవారికి పూరిళ్ళు యజమానులపై అసత్యం కలదన్నారు. అతివాద కమ్యూనిస్టులకు దేశంలో ఆదరణ కల్పించుట ప్రధాన ఆశయమని అన్నారు. పోలీసు అధికారుల అప్రమత్తతో వ్యవహరించివుంటే జనసమ్మర్దం, ధనసమ్మర్దం కలిగేది కాదన్నారు. దర్యాప్తు కమిషన్‌ను నియమించినందుకు ప్రభుత్వాన్ని అభినందిస్తూ సాక్ష్యాన్ని ముగించారు.

కె. కోటంరాజు, ఇలినేని వెంకటేశ్వరరావు, జి. వి. రంగారావు, వెలివెల వెంకటేశ్వరరావు, షేక్ బాబూజీ, వెలివెల వెంకటరత్నం, కోట రామచంద్రరావు, కోటగిరి సత్యనారాయణ, కాసేటి రామమోహనరావు, ఎం. సాంఖ్యికరావు, మండల పేరయ్య, జి. రామశేషయ్య, ఎం. వీరయ్య తదితరుల సాక్ష్యం ఇచ్చారు.

ఇండియా సొలిసిటర్ జనరల్ శ్రీ ఎస్. వి. గుప్తే అక్టోబర్ 11వ తేదీన మాట్లాడుతూ, న్యాయవాద వృత్తి శిక్షణ లక్ష్యం దేశంలో న్యాయవిద్య ఒకేవిధంగా వుండేటట్లు చూడడమేనని వివరం చేసినట్లు న్యూఢిల్లీ వార్త.

విశాఖలో నాలుగువేల మందితో ఊరేగింపు

ఉద్యోగుల, కార్మికుల ఆధ్వర్యాన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విశాఖపట్టణం, అక్టోబరు 13 — మొన్న ఇక్కడ ఏఎన్.జి.ఓ. ఉద్యోగులు మరియు కార్మికులు నుమారు నాలుగు వేల మందితో పెద్ద ఊరేగింపు జరిపి స్టేడియంలో విరసవసభ కావించారు. వసభలో తమ కోర్కెలను, సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించవలెనని కోరారు. సభకు శ్రీ ఆర్. శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. పార్లమెంటు సభ్యులు శ్రీ ఎం. వి. భద్రం, శాసనమండలి సభ్యులు శ్రీ కట్టంశెట్టి సోమయాజులు, జిల్లా ఎన్.జి.ఓల కిస్వీసభ శ్రీ డి.పిహెచ్. తిరుపతి రాజు మాట్లాడారు.

తెనాలి

తెనాలి, అక్టోబరు 13— ఆంధ్రప్రదేశ్ సంయుక్త కార్యాచరణ సమితి ఆదేశానుసారం ప్రభుత్వం విధానాలకు విరసనగా మొన్న ఇక్కడ పెక్కు కార్మిక సంఘాల తరపున సుమారు ఎనిమిది వందల మంది లోపరోడ్డు లోని చర్చివద్దనుంచి ఆర్. డి. ఓ. అధికారి వినాదాలతో ఊరేగింపుగా వెళ్ళి మెమొరాండం సమర్పించారు.

ఆహార ధాన్యాల నిత్యావసర వస్తువుల పథకం సంవత్సరాన్ని ఏర్పాటు చేయవలెనని, అవసరాల ప్రాతిపదిక సమసరించి వేతన మార్పులనుబట్టి వస్త్రత పేతనాలు హెచ్చింపవలెనని, పథకమైన బోనసు మార్పులను అమలుపరచవలెనని, వ్యవసాయ కార్మికులతో సహా వేతనాలు పొందేవారందరికీ కొనుగోలు ధరల సూచికతో అధిక ధరల అలవెన్సును జోడించాలని వారు తమ మెమొరాండంలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సభ జరిగినది.

తుని

తుని, అక్టోబరు 13—సంయుక్త కార్యాచరణ సమితి ఆదేశానుసారం మొన్న ఇక్కడ తాలూకా ఆఫీసు ఆవరణంలో పట్టణ ఉద్యోగుల సమావేశం జరిగినది. సమావేశానికి ఎన్.జి.ఓ. సంఘం ప్రెసిడెంటు శ్రీ వరసింహారావు అధ్యక్షత వహించారు. అన్ని సంఘాల ప్రతినిధులు హాజరయారు.

రూపాయి మారకపు విలువ తగ్గిన తరువాత ఆకాశాన్నంటుతున్న ధరలతో బాధపడాలని జీతాలతో పతమత మవుతున్న స్థితిలో వున్న కియమిర జీతగా ప్రభుత్వం వెంటనే నల్లధన వంతు రక్షణ ఇవ్వవలెనని బాగా ఆహార వస్తువులను సరవరా చేయవలెనని కోరుతూ శ్రీయుతులు సరసింహారావు, మదర్సన శివరావు, సూరవరాజు, కృష్ణంరాజు ప్రసంగించారు.

తమ కనీస కోర్కెలను అభ్యర్థిస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు మహజరును పంపవలెనని ఏకగ్రీవంగా తీర్మానించారు.

రేపల్లె

రేపల్లె, అక్టోబరు 13— పే కమిషన్ నివేదికను అమలు చేయడం, నిత్యజీవితపరాల ధరలు పెరుగుదలకు అనుగుణంగా కరవుభత్యం, వేతనాలు పెంచడంలో ప్రభుత్వంవారి ఉదాసీనతకు విరసనగా రాష్ట్ర సంఘం సమన్వయ కమిటీవారి ఆదేశానుసారం మొన్న ఇక్కడి టౌన్ క్లబ్ ఆవరణలో సభ జరిగినది.

సభకు తాలూకా ఎన్.జి.ఓ. సంఘం రేపల్లె మునిసిపల్ వర్కర్స్ యూనియన్, నల్లపాడు తరగతి ఉద్యోగుల సంఘం, బ్యాంకి ఉద్యోగుల సంఘం, ఆర్. టి. సి. ఎంప్లాయీస్ యూనియన్ మొదలైన సంఘాలు పాల్గొన్నాయి.

సభకు రేపల్లె మునిసిపల్ చైర్మన్ శ్రీ నేతి వెంకటరమణ అధ్యక్షత వహించారు. శ్రీ కొరటాల సత్యనారాయణ, శ్రీ మేకా రామకోటేశ్వరరావు, శ్రీ వెలగోటి బలరామయ్య ఇతర ప్రముఖులు మాట్లాడారు.

సూర్యాపేట

సూర్యాపేట, అక్టోబరు 13— పేరవ తేదీన ఇక్కడి ప్రభుత్వోద్యోగుల కార్యాచరణ సమితి ఆధ్వర్యాన స్థానిక ఉన్నత పాఠశాల ఆవరణంలో శ్రీ ఎల్. శంకయ్య అధ్యక్షతన జరసన సమావేశం జరిగినది. శ్రీయుతులు సుదర్శన్, జి. రాధాకిషన్‌రావు, మహ్మద్ భాషా, కె. వి. రామశాస్త్రి ప్రసంగించారు.

చోడవరం

చోడవరం, అక్టోబరు 12 — చోడవరం ఎన్. జి. ఓ. లు. నాల్గవతరగతి ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఒకటవ తేదీనుంచి పేరవ తేదీవరకు నిరవధిక నిరసనవారాన్ని జరిపారు. పేరవ తేదీ సాయంత్రం వర్షం బాధితులకు తగిలింపుకొని, అట్టలను పుచ్చుకుని నినాదాలతో ఊరేగుతూ, కస్తూర్బా పాఠశాలవద్ద సభ జరిపారు. ఈ సభకు శ్రీ కె. పార్వతీశ్వరరావు అధ్యక్షత వహించారు. ఎన్. జి. ఓ. ల కార్యదర్శి శ్రీ ఎం. సాంఖ్యికరావు, నిరసన వారం ఉద్దేశాలను వివరించారు.

శ్రీయుతులు మూదిరాజు, కె. రామేశం, కె. ఎస్. రాజు, శ్రీ ఎం హా ద్ర వ్వడు ఈ సందర్భంలో ప్రసంగించారు.

శ్రీ రామబ్రహ్మ వందన సమర్పణ కావించారు.

వరంగల్లు

వరంగల్లు, అక్టోబర్ 13— మొన్న ఇక్కడ రాష్ట్ర ఉద్యోగులు, ఎన్. జి. ఓ. ల ఉపాధ్యాయులు, ఆర్. టి. సి. ఉద్యోగులు, నాల్గవతరగతి ప్రభుత్వోద్యోగులు ఇతర కార్యాలయ ఉద్యోగులు వల్ల బ్యాడ్జీలు ధరించి కోర్కెల దినం జరిపారు. సాయంత్రం హన్మకొండలో మధ్యవర్తుల హైస్కూల్ గ్రౌండ్సులో సభ జరిగినది. ఉపాధ్యాయ సంఘం ప్రతినిధి శ్రీ సత్యనారాయణ కన్వీనరుగా వ్యవహరించారు. కలెక్టరేటు సూపరింటెండెంటు శ్రీ రామచంద్రమూర్తి అధ్యక్షతవహించారు. సభలో శ్రీయుతులు వై. శ్రీహరి, జి. సత్యనారాయణ, వై. ఎల్లయ్య, వెంకటేశ్వరరావు ప్రసంగించారు.

ఇందుపల్లిలో పోస్టల్ ఉద్యోగుల సమావేశం

తరిగొప్పుల, అక్టోబరు 13—ఇక్కడకు మూడుమైళ్ళ దూరాన వున్న ఇందుపల్లిలో పట్టణ కృష్ణా జిల్లా ఇ. డి. ఉద్యోగుల సంఘం సమావేశం మొన్న జరిగినది. హన్మకొండ, ఇందుపల్లి సబ్ ఆఫీసుకింద వున్న ఇ. డి. బి. పి ఎం., ఇ. డి. బి. ఎలు హాజరయారు. స్థానిక సబ్-పోస్టుమాస్టరు శ్రీ కె ఎస్. నాగేశ్వరరావు అధ్యక్షతన సభ జరిగినది. తమ కనీస కోర్కెలను తెలుపుతూ శ్రీ పి. రామస్వామి. శ్రీ పి. రామమూర్తి ప్రసంగించారు. హనుమకొండ సబ్-పోస్టు మాస్టరు శ్రీ అబ్బర్ రజాక్ వందన సమర్పణం చేశారు.



వెల్లూరు జిల్లా లోకల్ రైల్వే కార్మికసంఘాల వారి జిల్లా కేంద్ర గ్రంథాలయంలో శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి చిత్రపటాన్ని మంత్రి శ్రీ బలరామరెడ్డి ఆవిష్కరించినప్పటి చిత్రం

పల్లెలు పట్టణాలు

భీమవరం : స్థానిక డి.ఎన్.ఆర్.కళాశాలలో కామర్స్ అసోసియేషన్‌కు మొన్న ఇక్కడి స్టేట్ బ్యాంకి ఏజంటు శ్రీ టి.పాండురంగారావు మంగళగిరణం చేశారు. సభకు శ్రీ కె. పన్నాపయ్య అధ్యక్షత వహించారు శ్రీ కవకసుందరరావు, శ్రీ ఎస్. సుబ్బారావు వందన సమర్పణం కావించారు.

అంబాజీపేట : మొన్న అమలాపురంలో భారతీయ జనసంఘం అధ్యర్యాన జరిగిన సభ జరిగినది. కేంద్ర వి శాఖ కార్యదర్శి శ్రీ కొమరగిరి కృష్ణమోహన్ హాజరయారు. సభకు డాక్టరు ఇ. వి. శంకరం అధ్యక్షత వహించారు. జిల్లా కార్యదర్శి శ్రీ వారణాసి సూర్యనారాయణ ప్రసంగించారు. పట్టణ జనసంఘం కార్యదర్శి శ్రీ అకళ్ళ విశ్వేశ్వరరావు వందనసమర్పణం చేశారు.

కోరుకొండ : కోరుకొండ వంద యతీ సమితికి చెందిన తిరుమలాయిపాలెంలో విద్యార్థుల మధ్యాహ్న భోజన పథకానికి వర్సంట్ శ్రీ అడబాల రామయ్య ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభకు సమితి ఎడ్యుకేషనల్ అర్గనైజరు శ్రీ సిహెచ్. సూర్యనారాయణ అధ్యక్షతవహించారు. సమితి సోషల్ ఎడ్యుకేషనల్ అర్గనైజరు శ్రీ ఎన్. సత్యరాయుడు మాట్లాడారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీ పట్నాయకుని ప్రసాదరావు వందన సమర్పణం చేశారు.

టూకూరుపాలెం : ఇక్కడి శేర్ సంస్థ పరవరా చేసే మధ్యాహ్న భోజన పథకానికి మొన్న ప్రారంభించారు సభకు వర్సంట్ శ్రీ అడపాల రామయ్య అధ్యక్షత వహించారు. సమితి విద్యా విస్తరణాధికారి శ్రీ సిహెచ్. సూర్యనారాయణ మాట్లాడారు. పాఠశాల ఏకోపాధ్యాయుడు ఆర్. వి. వి. గోపాలరావుగారు వందన సమర్పణం చేశారు.

మంథిని : విశాఖపాడ్ జిల్లా అర్మూర్ తాలూకా మంథిలో మొన్న పాఠశాల అదనపు భవనానికి పరిపత్తు చెయిర్మన్ శ్రీ కె. ఆర్. రాజారెడ్డి ప్రారంభోత్సవం చేశారు. సమితి వైస్-ప్రెసిడెంటు శ్రీ అన్నారావు సభకు అధ్యక్షత వహించారు. శ్రీయుతులు శ్రీనివాసరెడ్డి, కె. గంగారెడ్డి, కె. రాజేశ్వరరావు ఉపన్యసించారు.

రాజోలు: తాలూకా నియ్యం, రాష్ట్రం, మిల్లర్స అసోసియేషన్ అధ్యర్యాన ఇక్కడి శ్రీ వీరభద్రపురం మందిరంలో శ్రీ రుద్రరాజు రామలింగరాజుకు మొన్న సన్మానం జరిగినది. శ్రీ మంగెన సత్యనారాయణమూర్తి అధ్యక్షత వహించిన ఈ సన్మాన సభలో రామన్న ఎన్నికలలో రాజోలు జనసంఘ సభ నియోజక వర్గం నుంచి ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి పోటీ చేయనందువలన శ్రీ రామలింగరాజు ద్వారా కోరుతూ తీర్మానించారు.

మంగళగిరి : "ఆధునిక యుగంపై కళ ప్రభావం" అన్న అంశం గురించి స్థానిక బట్టు హరిబాబు ఆర్ట్ సెంటర్‌లో చర్చ జరిగినది. సమావేశానికి శ్రీ ఎన్. మదుసూదనరావు అధ్యక్షత వహించారు. శ్రీయుతులు బట్టు హరిబాబు పి. కె వి. గుప్త డి. పీతారామయ్య, మురికిపూడి వీరాంజనేయులు ప్రభృతులు చర్చలో పాల్గొన్నారు.

తెనాలి: తాలూకా నాలుగవ తరగతి ప్రభుత్వోద్యోగుల యూనియన్ సర్వసభ్య సమావేశం మొన్న స్థానిక రహదారి బంగళా వద్ద జిల్లా యూనియన్ కార్యదర్శి శ్రీ కె. రాముల అధ్యక్షతన జరిగింది. ఈ కింది వారిని మాతన కార్యవర్గానికి ఎన్నుకొన్నారు: శ్రీయుతులు మద్దూరి వీరయ్య-అధ్యక్షులు, షేక్ కాజా మొహిద్దిన్-ఉపాధ్యక్షులు, షేక్ కస్సాన్, అహమ్మద్-ప్రధాన కార్యదర్శి, టి. వెంకటేశ్వరరావు - కార్యాలయం కార్యదర్శి ఎం.రామకోటేశ్వరరావు- సంయుక్త కార్యదర్శి అంబటిజ్రాయిల్-కోశాధికారి వగైరా 19 మంది.

విజయవాడ : విస్వాస్థ్య, వివక్షరహిత దేశభక్తుడు డాక్టర్ బాబ్రాయి దక్షిణామూర్తి మృతికి ప్రజాసోషలిస్టుపార్టీ తమ శ్రద్ధాంజలి ఘటిస్తూ తీర్మానించారని, నివేదనలను పంపుతం చేసి అన్ని రూట్లమీద నడుపుతున్నందుకు దమపార్టీ తరపున కృతజ్ఞతను వెలిబుచ్చుతూ కార్యదర్శి శ్రీ దారవు లక్ష్మణరావు తెలియచేశారు.

బందరు: రామాలయం భక్త బృందం రాజా గోల్డు పేటకులో గత నెల 18 నుంచి ఈ నెల అయిదవ తేదీ వరకు గణపతి నవరాత్రి ఉత్సవ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. సాంస్కృతిక సదస్సుల ప్రారంభోత్సవం సభకు శ్రీ ఎ.వి. నారాయణరాజు అధ్యక్షత వహించారు. రాజా గోల్డు కవరింగ్ వర్క్సు యజమాని శ్రీ నందకర్ల రంగారావు ప్రారంభోత్సవం జరిపారు. నాటకాలు, బుర్రకథలు, హరికథలు, వరగీత, నాదస్వర కచ్చేరీలు భారీయెత్తున నిర్వహించారు. శ్రీ వి న్న కోట వెంకటేశ్వరరావు కార్యక్రమాల ముగింపు సభకు అధ్యక్షత వహించారు.

భద్రాచలం : అక్టోబర్ 12— కొత్తగూడెం టెలిఫోన్ ఎక్స్‌ఛేంజి మూడవతరగతి ఇంజనీరింగు సాధారణ పద్యుల ఎక్స్‌ఛేంజ్ ఆవరణలో సమావేశమయి 1966-67 సంవత్సరం ఎన్నికలను నిర్వహించారు. సమావేశానికి శ్రీ కె.ఎస్.ఆర్. అంజనేయులు అధ్యక్షత వహించారు. ఈ కింది వారిని కార్యనిర్వాహక పద్యులుగా ఎన్నుకున్నారు: అధ్యక్షులు: శ్రీ టి.వి.ఆర్. కృష్ణమూర్తి ఉపాధ్యక్షులు: శ్రీ కె.ఎస్.ఆర్. అంజనేయులు, కార్యదర్శి: శ్రీ టి. శ్రీరామయ్య. ఉపకార్యదర్శి: శ్రీ వి. పెద్దన్నయ్య, కోశాధికారి: శ్రీ సిహెచ్. సత్యనారాయణ. ఆడిటర్ శ్రీ ఎస్. కిహ్మ, పద్యుల శ్రీయుతులు జాన్సన్, నారయ్య, మాణిక్యారావు.

పొన్నూరులో శ్రీ ఆలపాటి త్రికూలపాణికి సన్మానం

పొన్నూరు, అక్టోబరు 13— తొమ్మిదవ తేదీనుంచి పన్నూర్ ఎక్స్‌ప్రెస్ రైళ్ళు విడుదల స్టేషన్‌లో అపడానికి నిర్ణయం జరిగినందుకు హర్షం వెలిబుచ్చుతూ పొన్నూరు - కడులోలు రైలు వినియోగదారుల కార్యాచరణ సంఘంవారు నవద తేదీన ఇక్కడ శ్రీ వావిలి కళ్యాణసరస్వతీశ్వరి అమ్మవారి సత్రంలో శ్రీ అరవపురపు శ్రీనివాసరావు అధ్యక్షతన సమావేశమై కార్యాచరణ సంఘ అధ్యక్షులు శ్రీ ఆలపాటి త్రికూటపాణికి సన్మానంచేశారు.

సభలో మండల కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కొత్తపాము కృష్ణారావు మాట్లాడారు. శ్రీ ఎ. రామకృష్ణమూర్తి వందన సమర్పణంతో సభ ముగిసినది.

సత్యాగ్రహం వందర్భంలో శాంతి-శుద్ధతల కార్యక్రమాలను పర్యవేక్షించిన పోలీసు డిప్యూటీ సూపరింటెండెంటు శ్రీ హనుమంతరెడ్డి, సర్కిల్ ఇన్‌స్పెక్టరు శ్రీ ఎం. ఎ. సింగ్. వివిధ సంస్థలు, విడివిడిగా శ్రీ త్రికూటపాణి సేవను స్మరించారు.

తప్పుడు తూకాలు వాడిన వ్యాపారులకు జరిమానాలు

వందాల, అక్టోబరు 13— ఇక్కడి తూకాలు, కొలతల ఇన్‌స్పెక్టర్ శ్రీ ఎస్.ఎ. గఫూర్ కొవ్వం గ్రామంలో మద్దెల వరి కొలతలను వాడిన ఇద్దరు వర్తకులపై కేసుపెట్టగా, వరసగావచ్చి మొదటి తరగతి మేజిస్ట్రేటు శ్రీ ఎం. రంగారెడ్డివారికి ఒక్కొక్కరికి వంద రూపాయల జరిమాన విధించారు.

సభలు - సమావేశాలు

గుంటూరు జిల్లా డ్రయినేజి రైతు మహాసభ : 14 న

బాపట్ల, అక్టోబర్ 13— గుంటూరుజిల్లా డ్రయినేజి రైతు మహాసభ ఇక్కడి శ్రీనివాస మహల్‌లో 14వ తేదీ ఉదయం తొమ్మిది గంటలకు రాష్ట్ర కిసాన్ కాంగ్రెసు ప్రెసిడెంటు శ్రీ చేగిరెడ్డి బారిరెడ్డి అధ్యక్షతన జరుగుతుందని ఆహ్వాన సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ వి.ఎల్ సుందరరావు తెలియచేశారు. రాష్ట్ర కాంగ్రెసు ప్రెసిడెంటు శ్రీ పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి సభను ప్రారంభిస్తారు. ఈ సందర్భంగా సాయంత్రం అరగంటలకు ఎన్.జి.జి.ఓ. లక్ష్మీపురంలో బహిరంగ సభ జరుగుతుంది.

కాకినాడలో గానసభలు

కాకినాడ, అక్టోబరు 13— ఇక్కడి శ్రీ సరస్వతీ గానసభ 63వ వార్షికోత్సవం సందర్భంగా 14 నుంచి 23వ తేదీ వరకు స్థానిక సూర్యకళా మందిరంలో గానసభలు జరుగుతాయి. ఈ సందర్భంగా 22, 23 తేదీలలో జూనియర్, సీనియర్లకు కర్నాటక సంగీత పోటీపరీక్షలు జరుపుతారు, జిల్లా కలెక్టరు శ్రీ అబదుల్లా పయీద్ అధ్యక్షతన రాష్ట్ర సంగీత, నాటక అకాడమీ అధ్యక్షులు, గానసభ్యులు పద్యుల శ్రీ వనల సూర్యచంద్రరావు ఉత్సవాలను ప్రారంభిస్తారు.

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మికులసంఘం సభ

విజయవాడ, అక్టోబర్ 13— ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మికులసంఘం సభ హుజూరాబాదు, తాలూకా కోదాడలో ఈ నెల 14, 15 తేదీలలో జరుగుతుంది. అఖిలభారత కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ సి. సుందరయ్య సభకు ప్రారంభిస్తారు.

"పద్మశ్రీ" నాగయ్యకు ఏలూరులో కనకాభిషేకం

ఏలూరు, అక్టోబర్ 13—"పద్మశ్రీ" చిత్తూరు వి. నాగయ్యకు ఇక్కడి వై. ఎం. హెచ్. ఎ. హాలులో 23 వ తేదీ సాయంత్రం నాలుగు గంటలకు "తెనుగు దర్బారు" అధ్యక్షత డాక్టరు పొనుపల్లి సుబ్రహ్మణ్యం అధ్యక్షతన కనకాభిషేకం జరుగుతుందని శ్రీ కురెళ్ళ లక్ష్మణరావు తెలియచేశారు.

స్వర్ణకార సమ్మేళన్

పామర్రు, అక్టోబరు 12— కృష్ణాజిల్లా స్వర్ణకార సమ్మేళన్ తృతీయ మహాసభ ఇక్కడి హైస్కూల్‌లో 16 వ తేదీ ఉదయం జరుగుతుందని ఆహ్వానసంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ దనలకోట లక్ష్మణరావు తెలియచేశారు. ఈ సందర్భంగా జరిగే బహిరంగసభకు శ్రీ ఎన్. జి. పి. భట్టాచార్య అధ్యక్షత వహిస్తారు. శ్రీ ఎన్. ఎన్. శేఖర సభను ప్రారంభిస్తారు.

సారస్వత నికేతనం

పేటపాలెం, అక్టోబరు 13— ఇక్కడి మద్రాయమహాల్‌లో సారస్వత నికేతనం 49 వ జయంత్యుత్సవం సభలు 17 నుంచి 23 వ తేదీవరకు జరుగుతాయి. జిల్లాకలెక్టరు శ్రీ ఎం. వెంకటరత్నం అధ్యక్షతన జిల్లా పోలీసు సూపరింటెండెంటు శ్రీ వి. శ్రీనివాసరావు ఉత్సవాలను ప్రారంభిస్తారు.

సారస్వత నికేతనం మహిళామండలి వార్షికోత్సవం, దుడుకూరు కమలాంబ వదన వర్ధంతి 16 వ తేదీ సాయంత్రం నాలుగు గంటలకు జరుగుతుంది. శ్రీమతి కె. గెస్టూడ్ అధ్యక్షతన తుమురి డాక్టరు పి. రామతులసమ్మ సభను ప్రారంభిస్తారు.

ఏలూరులో శరన్నవరాత్రులు

ఏలూరు, అక్టోబరు 13—ఇక్కడి హేలాపురి సాంస్కృతిక పాఠశాల విద్యార్థి సమితి అధ్యర్యాన 15 నుంచి 23వ తేదీవరకు శరన్నవరాత్రోత్సవాలు జరుగుతాయి. సహస్రనామార్చనలు, పురాణకాలక్షేపం ప్రముఖుల ఉపన్యాసాలు విద్యా పుంటాయి.

శ్రీ భ్రమరాంబ మల్లేశ్వర స్వామి నవరాత్రి ఉత్సవాలు

విజయవాడ, అక్టోబర్ 13 — స్థానిక పాత శివాలయంలో ఈ నెల 15 నుంచి 23 వరకు భ్రమరాంబ పంచాక్షరీ మంత్రాలయ స్థానాలు, నవావరణ అర్చన, మహానివేదనలు, త్రికాల సహస్రనామార్చనలు, మహాన్యాసపూర్వక రుద్రాభిషేకాలు జరుగుతాయి. దశమి రోజున శమీపూజ, విజయోత్సవాలు జరుగుతాయి.

ఆకాశవాణి

శనివారం, అక్టోబర్ 15

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6.00 వందేమాతరం, సుప్రభాతం, 6.10 భక్తిరంజని : శ్రీ వేంకటేశ్వర సుప్రభాతం, 6.45 సూక్తిముక్తావళి, 6.50 బంగారు దారలు, 7.15 సంగీత శకలం, 7.30 పాలపెల్లి, 8.30 వాద్యబృందం, మ॥ 12.30 కార్మికుల కార్యక్రమం, 1.00 తరుణభారతి, సా॥ 5.30 స్థానిక ప్రకటనలు, 6.05 వాద్యబృందం, 6.15 ప్రాంతీయ వార్తలు, 6.25 ముఖ్యప్రకటనలు, 6.30 వంటనీమలు, 7.15 దీక్ష, 7.45 నాటిక, 8.00 కల్పలత, క్రోతలు కోరిన పాటలు, 8.30 రేడియో న్యూస్‌రీల్, 8.40 లలితసంగీతం, 9.20 విరామసంగీతం, 9.30 అఖిలభారత సంగీత కార్యక్రమం.

హైదరాబాద్ - బి

416.4 మీ (720 కిలోసై)

ఉ॥ 6.00 వందేమాతరం, 6.10 భక్తిరంజని, 6.45 సూక్తి ముక్తావళి, 6.50 వాద్య గోష్ఠి, 7.15 సంగీత శకలం, 7.30 వీణావు, 7.45 సుగంధ సంగీత్, 8.30 విజయవాడ వలె, మ॥ 12.30 కార్మికుల కార్యక్రమం, 1.00 తరుణభారతి, 1.40 చిత్రపటీ, 2.00 సుగం సంగీత్, 4.30 బాలానందం, సా॥ 5.30 సామిక ప్రకటనలు, 5.35 విజయవాడ వలె, 6.15 ప్రాంతీయ వార్తలు, 6.25 ముఖ్య ప్రకటనలు, 6.30 వ్యాపారాలు & విషయాలు, 7.15 దీక్ష, 7.45 "చెబుతాను వినండి"-నాటిక, 8.10 పరిచయచక్రం, 8.30 రేడియో న్యూస్‌రీల్, 8.40 చిత్రసీమ, 9.30 అఖిలభారత సంగీత కార్యక్రమం.

హైదరాబాద్ - బి

39.42 మీ (3855 కిలోసై)

ఉ॥ 6

శంఖవరం సమితిలో వ్యవసాయాభివృద్ధికి కృషి

రైతులకు ఋణాలుగా 136 వేలు మంజూరు

సాంఖ్యాయన నదిపై వంతెన నిర్మాణానికి బడ్జెట్టు ఆమోదంకోసం పాత గన్నవరం సమితి విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" విలేకరి) పెద్దాపురం, అక్టోబర్ 13—

వ్యవసాయాభివృద్ధి దృష్ట్యా రైతులకు ఋణాలకింద 136,500 రూపాయలను మంజూరుచేస్తూ మొన్న శంఖవరం సమితి స్థాయీ సంఘాల సమావేశంలో తీర్మానించారు.

సమితి ప్రెసిడెంట్శ్రీ పర్వత వెంకట వరసింహారావు సమావేశానికి అధ్యక్షత వహించారు.

ఏలేశ్వరం-తిరుమానిరోడ్డు ప్రత్యేక మరమ్మతులకు రు. 10,500లు, సమితిలోని వైద్యశాలలో మందుల సరఫరాకు నాణ్యత వేణు, కుటుంబ నియంత్రణ శస్త్రచికిత్సలను చేయించుకొనేవారికి గ్రాంటుగా ఒక్కొక్కరికి 20రూపాయలు ఇచ్చేందుకు రు.1,500లు మంజూరు చేస్తూ తీర్మానించారు.

ప్రస్తుతం సిరిపురంలో గల కుట్టుమిషను వస్త్రాల తయారీ కేంద్రాన్ని శంఖవరానికి ఇదివరకే ఇవ్వాలని చూడు. విస్తీతకాలపరిమితి తీరినందున శంఖవరంలోని "రూరల్ కమ్యూనిటీ వర్క్షాపు"నిర్వహణకు మరొక సంవత్సరం పొడిగింపు అమోదాన్ని మంజూరు చేయవలసినదిగా రాజమండ్రిలో గల పరిక్రమల శాఖ అసిస్టెంట్ డైరెక్టరును కోరుతూ మరొక తీర్మానంచేశారు.

ఇన్చార్జి బి. డి. ఓ. శ్రీ కొప్పుశెట్టి వెంకటేశ్వరరావు సమితి ప్రాంతంలో జరిగిన అభివృద్ధి కృషిని వివరించారు.

పాత గన్నవరం సమితి

అంబాజీపేట అక్టోబరు 13— తూర్పు గోదావరిజిల్లా పాత గన్నవరం పంచాయతీ సమితి సమావేశం మొన్న జరిగినది. ప్రెసిడెంటు శ్రీ బోళ్ళ వెంకట సత్యనారాయణ మూర్తి అధ్యక్షత వహించారు. సమితిలోని అన్ని పంచాయతీలు నూటికి నూరు పాళ్ళు పన్నులు వసూలు చేసి సందుకు పంచాయతీ సర్పంచులను అభినందిస్తూ శ్రీసత్యనారాయణ మూర్తి ఆ యా గ్రామపంచాయతీ అధ్యక్షులకు అభినందన పత్రాలను అందచేశారు.

కొమరాడ ప్రాథమిక పాఠశాల భవన నిర్మాణానికి రు 11,500లు మంజూరు చేశారు. ముదికి పల్లిలో రు 5,250లతో అయిదు మంచి నీటి బావులు త్రవ్వకానికి పథకాన్ని ఆమోదించారు.

ముంజవరపు కొట్టు వద్ద సాంఖ్యాయన నదిపై రు 93,500లు వ్యయంతో నిర్మించనున్న వంతెనకు, పనరించిన అంచనా బడ్జెట్టును మంజూరు చేయవలసినదిగా ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు.

సమితులలో రైతులకు వ్యవసాయశాఖవారు ఇతర ప్రాంతాలనుంచి పరపరాసేస్తున్న కొబ్బరి, మామిడి మొక్కలు, ఇతకడం లేదు కనుక వాటిపై ఇర్రుపెట్టే సౌకర్యము ఇతర పథకాలకు వినియోగించవలెనని శ్రీ అల్లూరి వెంకటపతిరాజు సూచించారు.

ఈ ఏడాది పంటలు కోతకు సమయం వచ్చినా ఒక్క కిలో ఎరువులు కూడా రైతులు పొందలేదని, అధికాహారోత్పత్తి చేయమని ప్రభుత్వం రైతుల ప్రోత్సహిస్తూ రైతులు కావలసిన ఎరువులను సమయానికి తగినట్టు అందించ లేక పోతున్నదని, ఈ లోపాన్ని తక్షణం సవరించుకొనవలెనని శ్రీయుతులు పీతిపూడి గణపతిరావు, పేరిదర్ల బిట్టిరాజు, గరిమెళ్ళ చిట్టెన్న, పేరిదర్ల సుబ్బరాజు వివరించారు.

ఎడిషనల్ అసిస్టెంట్ ఇంజనీరు శ్రీ టి.వి. అంజనేయులు ప్రసంగిస్తూ, త్వరలోనే గ్రామాల ముఖ్యమైన కూడలి స్థలాలలోను, ఇంటింకీ దూరదర్శన యంత్రాలు ఏర్పాటును ప్రభుత్వం చేయనున్నదన్నారు.

ఈతపోటీలు

న్యూఢిల్లీ, అక్టోబరు 13— ఇండియా సింహళ మధ్య మొదటి అంతర్జాతీయ ఈతపోటీ ఇక్కడ ఇండియా నేషనల్ స్పోర్ట్స్క్లబ్ కొలనులో అక్టోబర్ 15, 16 తేదీలలో జరుగుతుందని ఇండియా స్విమ్మింగ్ ఫెడరేషన్ అధ్యక్షుడు ఎయిర్ వీస్ మార్షల్ అర్జున సింగ్ మొన్న ప్రకటించారు.

ఈ పోటీ ముక్కోణపు జరగగల పెద్దు ఉత్సవాలకు నాంది కాగలదని ఆయన పేర్కొన్నారు.

ఇ ఢొ-సిలన్ పోటీని ఏటా నిర్వహించడానికి సంకల్పించినట్టు ఆయన తెలిపారు.

న్యూజిలాండ్‌లో ఇండియా క్రికెట్ జట్టు పర్యటన

వెల్లింగటన్, అక్టోబరు 13—1967-68 సంవత్సరంలో న్యూజిలాండ్‌లో ప్రత్యేకంగా ఇండియన్ క్రికెట్ జట్టు పర్యటించనున్నట్టు న్యూజిలాండ్ క్రికెట్ కౌన్సిల్ ప్రకటించింది.

ఆస్ట్రేలియాలో ఇండియన్ క్రికెట్ జట్టు పర్యటన ముగియగానే ఇక్కడ పర్యటించడం జరుగుతుందని నాలుగు టెస్ట్మ్యాచ్‌లు జరుగుతాయని క్రికెట్ కౌన్సిల్ పేర్కొన్నది.

చదరంగంపోటీలో బొంబాయిపై ఢిల్లీ ఓటమి

హైదరాబాద్, అక్టోబరు 13— ఇక్కడి సైఫాబాద్ కళాశాలలో జరుగుతున్న అంతర్విశ్వ విద్యాలయ చదరంగం పోటీలలో బొంబాయి జట్టు ఢిల్లీపై విజయం సాధించింది.

ఉస్మానియా, మద్రాసు క్వార్టర్ ఫైనల్స్ మ్యాచ్ పలితాలు తెలియలేదు.

మహారాష్ట్ర జట్టుపై ఢిల్లీ ఆడిట్ జట్టు విజయం

న్యూఢిల్లీ, అక్టోబరు 13— ఇక్కడి లేడీ హార్డింజ్ గ్రౌండ్స్‌లో జరుగుతున్న నెహ్రూ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంటులో మహారాష్ట్ర జట్టుపై ఢిల్లీ ఆడిట్ జట్టు 2.0 పోర్కుల తేడాతో విజయం సాధించింది.

ఇండోర్‌కు సుమారు 15 మైళ్ళలోవున్న మౌ కంటోన్మెంట్ టౌన్‌కు పంబల్ నదిమంచి నీటిని సరఫరా చేయడానికి 26 లక్షల వ్యయంతో తలపెట్టిన పథకాన్ని రక్షణ మంత్రిత్వ శాఖ మంజూరుచేసింది.

హైదరాబాద్‌లో జరిగిన ఆలిండియా పోస్టల్ అండ్ టెలిగ్రాఫ్ వాలీబాల్ టోర్నమెంటులో విజేతలకు మేయర్ అక్బర్ అలీ నఖ్వీ బహుమతి ప్రదానంచేశారు

క్రీడాభిరామం

మొయిన్ ఉద్దౌలా క్రికెట్ :256 పరుగులకు వజీర్ సుల్తాన్ కోల్ట్సుజట్టు ఆలౌట్

హైదరాబాద్, అక్టోబరు 13—మొయిన్ ఉద్దౌలా గోల్డుకప్ క్రికెట్ క్వార్టర్ ఫైనల్స్‌లో నేడు మూడవరోజున వజీర్ సుల్తాన్ కోల్ట్స్ రెండవ ఇన్నింగ్స్‌లో నేడు భోజన విరామ సమయానికి ఒక వికెట్ నష్టానికి 22 పరుగులు చేసింది.

అంతకుముందు వజీర్ సుల్తాన్ కోల్ట్సు జట్టు 256 పరుగులకు ఔటయ్యారు.

ఆట ప్రారంభించిన 60 నిమిషాలకే వజీర్ సుల్తాన్ జట్టు ఔటయింది. ఆ తర్వాత పాలో ఆన్ కావడంతో రెండవ ఇన్నింగ్స్ ప్రారంభించింది.

రెండవ ఇన్నింగ్స్‌లో భోజన విరామ సమయానికి వజీర్ సుల్తాన్ కోల్ట్సు ఒక వికెట్ నష్టానికి 22పరుగులు మాత్రమేచేశారు.

పటౌడీచే సెంచరీ

హైదరాబాద్, అక్టోబర్ 13—ఇక్కడి పరేడ్ గ్రౌండ్‌లో జరుగుతున్న మొయినుద్దౌలా క్రికెట్ పోటీలలో నిన్న జరిగిన రెండవ రోజు ఆటలో సెంచరీ చేశాడు. ఆట ప్రారంభమైన కొద్ది సమయానికి వజీరు సుల్తాన్ కోల్ట్స్ నాణ్యగు వికెట్లు నష్టానికి 196 పరుగులు తీశారు. దుంగార్పూరు జట్టు 521 పరుగులుచేసింది.

మూర్తి 73 నిమిషాలలో 54 పరుగులు తీయగా, రమాకాంత్ దేశాయి 28 నిమిషాలలోనికి పరుగులు తీశారు. చివరకు కోల్ట్సు 99 నిమిషాలలో 100 పరుగులు తీశారు.

అంతర్విశ్వవిద్యాలయ టేబుల్ టెన్నిస్ పోటీ

కొలంబో, అక్టోబర్ 13—ఇక్కడి విశ్వవిద్యాలయంలో జరుగుతున్న భారత అంతర్విశ్వవిద్యాలయ జట్టు ఆంధ్ర యూనివర్సిటీ జట్టుపై 5-0 పోర్కుడుతేడాతో గెలుపొందింది.

ధరవరలు

విజయవాడ, అక్టోబర్ 13

కొబ్బరికాయలు [1000]

విజయవాడలో కొత్తవి	310.00
పాత	375.00
పాలకొల్లులో కొత్తవి	280.00
పాతవి	370.00
అమలాపురం పాతవి	350.00
కొత్తవి	275.00

బులియన్ మార్కెట్

బంగారం 1 కిలోగ్రాము	848.00
" 10 గ్రాములు	8.55

బియ్యం ధరలు

సంక్షేమ (కిందివి) 100 కిగ్రా	76.02
అక్కిమిల్లు	63.45

ధాన్యం ధరలు

అక్కిమిల్లు 75 కిగ్రా	29.21
సంక్షేమ (కిందివి)	31.21

అపరాలు

కందులు 100 కిగ్రా	76.00
మినుములు	127.00
పెసలు	104.00
శనగలు	145.00
వేరుశనగగింజలు	406.00
వేరుశనగపప్పు, (పాతది)	193.75
వేరుశనగకాయ (కొత్తది)	121.73

హైదరాబాద్

హైదరాబాద్, అక్టోబర్ 13—శ్రీ కె.జయప్రకాశ్రావు అండ్ కంపెనీ వద్ద నేటి ధరవరలు తులిరంగా వున్నాయి. ఫోన్ నెం.43959).

(ధరలు 100 కె. జి. లకు)

కందులు	118.00 123.00
పప్పు	80.00 86.00
ఎర్రకందులు	75.00 82.00
పెసలు	105.00 110.00
మినుములు	120.00 128.00
శనగలు	158.00 162.00
పల్లీ ఉలవలు	80.00 90.00
తెల్ల ఉలవలు	80.00 82.00
తెల్లం	55.00 60.00
తెగుడు	61.00 63.00
మిర్చి	650.00 710.00
చింతపండు	125.00 175.00
కుప్పలు (ఎర్రవి)	180.00 185.00
తల్లిగడ్డలు	38.00 48.00
ఉమ్మడి	125.00 128.00
పసుపు (తెల్లవి)	190.00 240.00
పత్తిగింజలు	71.00 83.00
పెద్ద కందిపప్పు	118.00 120.00
చిన్న కందిపప్పు	09.00 110.00
పిరిపగపప్పు	115.00 125.00
పసియాలు	160.00 250.00
ఇలాతికాయ (కొత్తది)	93.00 110.00
ఇలాతి పలుకులు (పెద్దవి)	245.00 250.00
ఇలాతిపలుకులు (చిన్నవి)	100.00 164.00
అముదాలు	130.00 138.00
నువ్వులు	165.00 168.00
గోధుమలు	135.00 155.00
ఎర్ర గోధుమలు	100.00 105.00
నక్కగోధుమలు	125.00 130.00
పెసరపప్పు	142.00 145.00
పలుకు నూనె	40.50 41.00

రూపాయి విలువను మరింత తగ్గించరాదు

అధికార ప్రకటన

న్యూఢిల్లీ, అక్టోబరు 13— రూపాయి విలువను మరింతగా తగ్గించడం జరగగలదని కొన్ని పత్రికలలో ప్రచురించిన వార్త యదార్థంకాదని ఆర్థికశాఖ మన్నప్రకటించారు.

రూపాయి విలువను మరింతగా తగ్గించగలరనే వార్త ఊహామాత్రంకాదని ప్రపంచం బ్యాంకు 75 వంతుల మేరకు రూపాయి విలువ తగ్గించవలసినదిగా సూచించగా, 57 వంతులు మాత్రమే తగ్గించడం జరిగినదని కొన్ని పత్రికలు ప్రచురించిన వార్తలు పేర్కొన్నాయి.

అశేషప్రజలను విశేషంగా ఆకర్షిస్తోంది

విజయవాడ — శ్రీనివాసమహల్‌లో

రాజమండ్రి — విజయ టాకీస్‌లో



నెల్లూరు — శ్రీ వినాయక్ ఒంగోలు — శ్రీ శ్యామ్‌ప్రసాద్ బాపట్ల — శ్రీ వెంకటేశ్వర కొనరి — అలంకార్ గుంటూరు — శ్రీ కృష్ణా పిక్చర్ పాలెస్ విజయవాడ — శ్రీ విజయా గుడివాడ — శ్రీ గౌరీశంకర్ మచిలీపట్నం — బృందావన్ భీమవరం — స్వామిజీ ఏలూరు — వెంకట్రావు తణుకు — రాయల్ రాజమండ్రి — జయశ్రీ అమలాపురం — రామాపిక్చర్ పాలెస్ కాకినాడ — పాలెస్ విశాఖపట్నం — రాజేశ్వరి కళామందిర్ విజయనగరం — శ్రీ వెంకటేశ్వరా శ్రీకాకుళం — శ్రీ శ్రీనివాసమహల్ హైదరాబాద్ — కమల్ సికింద్రాబాద్ — పారడైజ్ కరీంనగర్ — మార్కండేయ విశాఖపట్నం — అశోక్ తిరుపతి — ఐ. ఎస్. మహల్ కడప — రాయల్ త్వరలో: అనకాపల్లి — ప్రమీల అనంతపూర్ — థియేటర్ ఉమ్మడివరం — వెంకటరమ్మ 23-10-66 కర్నూలు — అలంకార్

Printed and Published by K. L. N. Prasad at Andhra Printers Ltd., VIJAYAWADA - 2. Editor : Narla Venkateswara Rao.